జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 205 | హైదరాబాద్, మే 13 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# నర్సుల త్యాగం మానవీయమైనది:కేసీఆర్



హైదరాబాద్,మే 12, ప్రజాపాలన ప్రతినిధి: అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నర్సులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రోగులకు వైద్య చికిత్స అందించే సమయంలో ఎంతో సహనంతో, తల్లిలాగా ప్రేమతో, సాంత్వన చేకూర్చే సిస్టర్ల త్యాగం మానవీయమైనదని సీఎం కొనియాడారు. కరోనాతో ప్రపంచం అల్లకల్లోలమైపోతున్న నేటి విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి కరోనా రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్య సేవలందిస్తున్న నర్సుల రుణం తీర్చుకోలేనిదని సీఎం అన్నారు.

# రాష్ట్రంలో పది రోజులపాటు రిజిస్ట్రేషన్లు బంద్



హైదరాబాద్,మే 12, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా వైరస్‌ను కట్టడి చేయడానికి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించింది. నేటి నుంచి ఈ నెల 22 వరకు లాక్‌డౌన్ అమల్లో ఉండనుంది. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు లాక్‌డౌన్‌ను అమలు చేస్తారు. ఈ నేపథ్యంలో పది రోజుల పాటు వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు బుధవారం నుంచి ఈనెల 22వ వరకు రిజిస్ట్రేషన్లు చేయవద్దని రిజిస్ట్రేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కాగా, ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని కార్యకలాపాలకు అనుమతిస్తున్న విషయం తెలిసిందే. ఉదయం 10 గంటల అత్యవసర సేవలను మాత్రమే అనుమతిస్తున్నారు.



# ఈటెల వ్యూహం ఫలించేనా..?

**ఉచ్చు బిగిస్తున్న గులాబీ బాస్– గుబులు పుట్టిస్తున్న ఈటెల**
**ఈటేల వ్యూహానికి నాలుగు దారులు ఉన్నాయంటున్న విశ్లేషకులు**

**కామెర వెంకటస్వామి**

మంచిర్యాల, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: యుద్ధం గెలవాలంటే శత్రువు ను , శత్రుసైన్యాన్ని పూర్తిగా అంచనా వేయాలి. బలాలను, బలహీనతలు , విజయానికి కావాల్సిన సైన్యాన్ని , అందు కావలసిన నరంజామాను సమకూర్చుకోవాలి. అప్పుడు గెరిల్లా యుద్ధ మా..? ప్రత్యక్ష పోరాట మా...? కరెక్ట్ గా నిర్ణయించుకోవాలి. గుండెలు నిండిన ఆత్మ విశ్వాసం తో యుద్ధంలో విజయం మా..! వీరస్వర్గ మా..! అంటూ అలుపెరుగని పోరాటం కోసం సిద్ధం కావాలి. ఇది మన ముఖ్యమంత్రి కేసీఆర్ నూటికి నూరుపాళ్ళు నమ్మిన సిద్ధాంతం. శత్రువు అనే వృక్షాన్ని కొమ్మలను, కాండాన్ని నరికివేయడం ప్రయోజనం లేదన , కూకటివేళ్ళతో పెకలించి డమే సరైన మార్గం అని అయననమ్మిన సిద్ధాంతం . మరి ఈటెల కేసీఆర్ పైనే యుద్ధం ప్రకటించబోతున్నారు. గులాబీ భాస్ ను పూర్తిగా దగ్గరుండి చూసిన ఈటెల వ్యూహం ఎలా ఉండబోతోంది అనేది రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**ఆచితూచి అడుగులు**

తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకులకు ఈటేల బిన్నమైన వ్యక్తి గా చెప్పుకుంటారు. గట్టిగా అరవడం, వ్యక్తి గత విమర్శలు, చౌకబారు పబ్లిసిటీ ని ఆయన ఏనాడూ కోరుకొలేదు. అందుకే ఈటేల అంటే ప్రతిపక్షాలందరికీ గౌరవం. టిఆర్ఎస్ లో ఏకచక్రాధిపతి గా వ్యవహారిస్తున్న కేసీఆర్ వైకరి పార్టీలో కొందరికి నచ్చక పోయినా సర్దుబాటు చెసుకుపోవడమే తప్పా ప్రశ్నించే సహాసం చేయరు. ఇదే ఈటేల కు నచ్చకపోవడంతో గులాబీ బాస్ తో వైరానికి కారణమైందని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. కేసీఆర్ వర్సెస్ ఈటేల గా రాష్ట్ర రాజకీయాలు ఆసక్తి గా మారాయి. ఈటేల ముందు పంచ్‌లు వేశారు.. ఆ తర్వాత సెటైర్లు విసిరారు.. దాడి మొదలవగానే ఈటెల్లాంటి వ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్రంలో అమలులోకి వచ్చిన లాక్‌డౌన్



హైదరాబాద్, మే 12, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా కట్టడి కోసం ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్ తెలంగాణవ్యాప్తంగా ఉదయం 10 గంటలకు అమలులోకి వచ్చింది. బుధవారం నుంచి 10 రోజులపాటు అమల్లో ఉండనుంది. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల

(మిగతా 2లో...)

## నర్సులందరికీ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట: అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులందరికీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సుల సేవలు వెలకట్టలేనిదన్నారు. కరోనా వల్ల విజృంభిస్తోన్న

(మిగతా 2లో...)

## వీలైతే సేవ చేయండి లేదంటే సలహాలివ్వండి: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: బొల్లారంలోని కంటోన్మెంట్ ఆస్పత్రిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సందర్శించారు. ఆ ఆస్పత్రిని వ్యాక్సినేషన్, కొవిడ్ ఆస్పత్రిగా మార్చే అంశాన్ని పరిశీలించారు. కొవిడ్ ఆస్పత్రిగా మార్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరు చేస్తామన్నారు. త్రివిధ దళాలు, పారామిలిటరీ రిటైర్డ్ వైద్య సిబ్బంది సేవలు వినియోగించుకుంటామని కిషన్‌రెడ్డి వెల్లడించారు. యువతకు 15 రోజుల పాటు శిక్షణను ఇచ్చి వారి సేవలు ఉపయోగించుకుంటామన్నారు. మెడికోల సేవలను ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉద్యోగాల్లో వెయిటేజ్ ఇస్తామన్నారు. దేశంలోని ఆర్మీ ఆస్పత్రి, రైల్వే ఆస్పత్రి, ఎయిమ్స్ సహా.. అన్ని ఆస్పత్రులను కొవిడ్ ఆస్పత్రులుగా మార్చుతున్నామన్నారు. వీలైతే సేవ చేయాలి, సలహాలివ్వాలి కానీ ప్రభుత్వాన్ని విమర్శించి, అడ్డంకులు సృష్టించొద్దని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# భారీగా పెరిగిన బెడ్స్..
# సరిపడా మందుల నిల్వలు:కేటీఆర్



హైదరాబాద్,మే 12, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో చర్యలకు ఉపక్రమించిన ప్రభుత్వం రాష్ట్రంలో బెడ్స్‌ను భారీగా పెంచినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ పెరిగిన పడకలు రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా రెమ్‌డెసివిర్ లాంటి మందుల నిల్వలు కూడా ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.5 లక్షల ఇంజెక్షన్లు ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఇంజెక్షన్లు తయారుచేస్తున్న కంపెనీల నుంచి అదనపు సరఫరాకు సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు రోగులు సీరియస్‌గా అరుదుగా, అత్యవసరంగా వాడుతున్న టోలిసిజుమాబ్ వంటి మరిన్ని మందుల సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బ్లాక్ ఫంగస్ అంశంలో కూడా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందన్నారు. దీనికి అవసరమైన మందులను ప్రభుత్వం సేకరిస్తుందన్నారు.రాష్ట్రంలో కొవిడ్ వ్యాక్సిన్లు, మందుల సేకరణ, సరఫరాను సమన్వయం చేయడానికి ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం మంత్ర కేటీఆర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. సీఎస్ సోమేశ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, వికాస్ రాజ్, పంచాయతీరాజ్ సెక్రటరీ సందీప్ సుల్తానియా, సీఎం స్పెషల్ సెక్రటరీ రాజేశేఖర్ రెడ్డి, లైఫ్‌సైన్సెస్ అండ్ ఫార్మా డైరెక్టర్ శక్తి నాగప్పన్ భేటీలో పాల్గొన్నారు.

(మిగతా 2లో...)



స్నేహా
గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేద్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

## రాష్ట్రంలో అమలులోకి వచ్చిన లాక్‌డౌన్

(మొదటి పేజీ తరువాయి)

వరకు (నాలుగు గంటలు) కార్యకలాపాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. నాలుగు గంటలే సడలింపు ఇవ్వడంతో మార్కెట్లు రద్దీగా కనిపించగా.. నిత్యవసర దుకాణాలు జనంతో కిటకిలాడాయి. ఉదయం వేళలో సొంత ఊరి బాట పట్టిన వారితో సికింద్రాబాద్, నాంపల్లి రైల్వే స్టేషన్లు రద్దీగా కనిపించగా.. ఎంజీబీఎస్, జేబీఎస్ బస్‌స్టాండ్ల వద్ద ప్రయాణికుల సంఖ్య తగ్గింది. లాక్‌డౌన్ సమయం దగ్గర పడటంతో ఇళ్లకు చేరుకునేందుకు పలువురు ఉరుకులు పరుగులు తీశారు.ప్రజలు ఇళ్లకే పరిమితం కావడంతో రోడ్లు, బస్టాండ్లు, మెట్రో స్టేషన్లు నిర్మానుష్యంగా మారాయి. హైదరాబాద్‌లోని అమీర్‌పేట, పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో వస్త్ర, వాణిజ్య, దుకాణ సముదాయాలను వ్యాపారులు మూసివేశారు. లాక్‌డౌన్ ప్రారంభం కావడంతో సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ నిర్మానుష్యంగా మారింది. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రధాన రహదారిపై పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. లాక్‌డౌన్ నిబంధనలను పోలీసులు కఠినంగా అమలు చేస్తున్నారు. ప్రధాన కూడళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం వెసులుబాటు కల్పించిన అత్యవసర సేవలను మాత్రమే పోలీసులు అనుమతిస్తున్నారు. అనవసరంగా రోడ్లపైకి వస్తున్న వారిని వెనక్కి పంపుతున్నారు.

## నర్సులందరికీ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

ఈ తరుణంలో రోగులకు వారు అందిస్తోన్న సేవలు వెలకట్టలేనివని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను లెక్క చేయకుండా నర్సులు పని చేస్తోన్న తీరు, కరోనా రోగులకు సేవనందించే విషయంలో చూపిస్తోన్న అంకితభావం ప్రశంసనీయమని మంత్రి హరీశ్‌రావు కొనియాడారు.

## తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండలాల కేంద్రాలలోకరోనా ఐసోలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి: బహుజన్ సమాజ్ పార్టీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 12, ప్రజాపాలన ప్రతినిధి:జూలూరుపాడు మండలం బహుజన సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి మండలానికి ఒక ఐసోలేషన్ ఏర్పాటు చేయాలని చేసి అందులో కరోనా సోకిన అటువంటి పేషెంట్లను ఉంచి ట్రీట్మెంట్ చేస్తూ మంచి పౌష్టికాహారం ఇచ్చి వారు త్వరగా కోలుకునే




టట్లుగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కులవృత్తులు చేసుకుంటూ జీవించే వారికి అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు నిత్యం కూలి పని చేసుకుని రెక్కాడితే గాని డొక్క నిండని వారు ఉన్నారు అదేవిధంగా కిరాణా .. బట్టల షాప్ లో హెూటల్లో ..మెకానిక్ షెడ్యూల్లో వర్క్ చేసి జీవించే వారు ఎందరో ఉన్నారు ఈ లాక్ డాన్ కారణంగా 6 నుంచి పదింటి వరకు కుదించటం వలన షాపుల ఓనర్స్ వర్క్ చేసుకుంటున్నారు కావున వీరందరినీ దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పది రోజులకు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలలో పని చేస్తున్నటువంటి కార్మికుల కు మాస్కులు .గ్లౌజులు .శానిటైజ ర్ సకాలంలో అందించి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు

## డీజీపీ.. పోలీసులకు కీలక సూచనలు

హైదరాబాద్, మే 12, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలననుసరించి లాక్ డౌన్‌ను పటిష్ఠంగా అమలు చేయాలని డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. పది రోజులపాటు రాష్ట్రంలో లాక్ డౌన్ విధిస్తూ ప్రభుత్వం నిర్ణయించడంతో దీని అమలుపై బుధవారం రాష్ట్రంలోని రేంజ్ ఐజీలు, డీఐజీలు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాంతి, భద్రతల విభాగం అడిషనల్ డీజీ జితేందర్ పాల్గొన్న ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్లు, ఎస్పీల నుంచి డీఐజీ స్థాయి సీనియర్ పోలీస్ అధికారులందరూ విధిగా క్షేత్ర స్థాయిలో ఉండి లాక్ డౌన్‌ను కఠినంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.లాక్ డౌన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదలయ్యే ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌తోపాటు అన్ని ప్రధాన నగరాలు, జిల్లా హెడ్ క్వార్టర్లు, ప్రధాన నగరాలలో పటిష్ఠంగా అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలు, ధాన్యం సేకరణ, రవాణాలపై ఏ విధమైన ఆంక్షలు లేవని తెలిపారు. జాతీయ రహదారులపై రవాణాపై ఏవిధమైన ఆంక్షలు లేవని అన్నారు. ప్రధాన రంగంలో ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తమ అక్రిడేషన్లు కానీ, పత్రికా పరమైన గుర్తింపు కార్డులు తమ వెంట ఉంచుకోవాలని స్పష్టం చేశారు.గ్రామాల్లో వ్యవసాయ సంబంధిత పనులు, ఉపాధిహామీ పనులను లాక్ డౌన్ నుండి మినహాయించారని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు వారి శాఖా పరమైన గుర్తింపు కార్డులుంటే సరిపోతుందని తెలిపారు. రాష్ట్రంలో జరిగే వివాహాలకు ఇరువైపులా చెందిన 40 మంది మాత్రమే హాజరయ్యే విధంగా చూడాలని అన్నారు. వివాహాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని అన్నారు. అదేవిధంగా, మరణాలకు సంబంధించి కేవలం 20 మంది మాత్రమే హాజరు కావాలని తెలియచేశారు.కరోనా వాక్సినేషన్ కు ఎవరైనా వెళ్లాల్సివస్తే వారి మొదటి డోస్ కు సంబందించిన సమాచారంలో సెల్ ఫోన్ లో చూసి వారికి సడలింపు ఇవ్వాలని తెలిపారు. నిత్యావసర వస్తువుల రవాణా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల రవాణా, ఇతర ఎమర్జెన్సీ సేవలకు సంబంధించి స్థానికంగా సమయాలను పేర్కొంటూ ప్రత్యేక పాసులను జారీ చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన లాక్ డౌన్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై డిజాస్టర్ మేనేజిమెంట్ చట్టం తో పాటు ఐపీసీ ప్రకారం తగు కేసులు నమోదు చేయాలని మహేందర్ రెడ్డి పోలీస్ అధికారులకు స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం చేసే వారికి ఈ- పాస్ విధానం ద్వారా సంబంధిత కమీషనర్లు, ఎస్పీలు పాసులను జారీ చేస్తారని స్పష్టం చేశారు.

# జిల్లాలో సంపూర్ణంగా లాక్ డౌన్

**పరిస్థితిని సమీక్షించిన రామగుండం పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం**





మంచిర్యాల, మే 12, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా కట్టడి లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా విధించినా పదిరోజుల లాక్ డౌన్ జిల్లాలో బుధవారం విజయవంత మయ్యింది. మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో స్వచ్ఛంద వ్యాపార సంస్థలను మూసి ఉంచగా ప్రజలు ఇండ్లకు పరిమితం అయ్యారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు సడలింపు సమయంలో ప్రజలు క్రయ, విక్రయాలకు చేశారు. అదేవిధంగా లాక్ డౌన్ కొనసాగుతున్న తీరును రామగుండం పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మంచిర్యాల, బెల్లంపల్లి చౌరస్తా లో స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు, అనవసరంగా రోడ్లపైకి వచ్చిన వాహనదారులను పోలీస్ కమిషనర్ మందలించడంతో పాటు ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా లాక్ డౌన్ నిబంధనలను అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించడంతో పాటు, ముఖ్యంగా ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి మినహాయింపు వున్నవారిని ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా వారివద్ద ఇందుకు అవసరమైన పత్రాలను పోలీస్ అధికారులు పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అదేశించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డి.సి.పి ఉదయ్ కుమార్ రెడ్డి తో పాటు స్థానిక ఇన్ స్పెక్టర్లు ముత్తి లింగయ్య, శ్రీనివాన్ ఎన్ఐ లు పాల్గొన్నారు.

# ఈటెల వ్యూహం ఫలించేనా..?

(మొదటి పేజీ తరువాయి)

ఎదురు నిలబడ్డానికే సాహసించని పార్టీలో ఏకంగా అధినేతనే ప్రశ్నల వర్షం కురిపించారు. నువ్వెంతో నేనూ అంతే అన్న రీతిలో ఢీ కొట్టడానికి సిద్ధపడ్డారు. ఐతే అవతల ఉన్నది సామాన్యుడు కాదు.. కల్వకుంట్ల చంద్రశేఖర రావు. అందుకే చెట్టు నరకడమనేది ఉండదు. కూకటివేళ్లతో సహా పెకిలించివేయడవే ఆయన ఫార్ములా అని చెబుతారు. అందుకే భూ కబ్జాతో మొదలెట్టి.. మర్డర్ కేసుల వరకు తవ్వుతున్నారు. ఈటలకు బలమనుకున్నవారిని చుట్టుముట్టి ఒక్కొక్కరిని లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. నేతలు, కార్యకర్తలు ఈటల వద్దకు వెళితే చాలు అక్కడ రిజిష్టర్‌లో పేర్లు రాసుకుంటున్నారు. అందుకే కాస్త రెండడుగులు వెనక్కి వేసిన రాజేందర్.. ఇప్పుడు మెల్లగా ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నారు.

**అన్ని లెక్కలయ్యాకే అనలైన వ్యూహం**

ఈటల రాజేందర్ తన భవిష్యత్ రాజకీయ రేఖను తానే గీసుకోవాలని అనుకుంటున్నారు. ఆ రేఖ బలంగా ఉండాలని కోరుకుంటున్నారు. అందుకే ఆలస్యమైనా రాజకీయం ఘాటుగా ఉండాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి బహిరంగంగానే మద్దతు పలికారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా ఈటలతో భేటీ అయ్యారు. దీంతో కాంగ్రెస్‌లోకి వెళుతున్నారనే ప్రచారం మొదలైంది. అయితే ఈటల తనకున్న అన్ని అవకాశాలను జాగ్రత్తగా లెక్కలేసుకుంటున్నారని, అందులో భాగంగానే సమావేశాలు జరుగుతున్నాయని, అన్ని లెక్కలయ్యాకే అనలైన వ్యూహాన్ని ఎంటుకో నిర్ణయించుకుంటారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

**వివక్షాలను కలిసి తాజా రాజకీయాలపై చర్చలు**

మాజీ మంత్రి ఈటల పలువురు రాజకీయ నేతలతో వరుసగా భేటీలు అవుతున్నారు. తాజాగా ఆయన బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌తో బుధవారం ఉదయం సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించనట్లు తెలుస్తోంది. అంతకు ముందు రాజ్యసభ సభ్యులు డీ.శ్రీనివాస్ ఇంటికి వెళ్లిన ఈటల గంట పాటు ఆయనతో చర్చలు జరిపారు.ఈటల ఇప్పటికే మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిలతో కూడా ఈటల భేటీ అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈటల రాజేందర్.. టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడైన డీఎస్‌తో భేటీ కావటం రాజకీయంగా చర్చనీయ అంశంగా మారింది. ఇక గత కొన్ని రోజులుగా డీఎస్ టీఆర్ఎస్ పార్టీ పరమైన కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. దీంతో ఆయనతో పాటు... ఆయన కుమారుడు అరవింద్‌తో ఈటల భేటీ ఆసక్తికరంగా మారింది.

**ఈటెల వ్యూహానికి నాలుగు దారులు**

ఈటేల అంతరంగంలో ఏముందో అంచనా వేయడం ఒకరకంగా కష్టమే అయినా..ఆయనకు నాలుగు దారులు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు . ఈటెల ను మంత్రి పదవి నుంచి తొలగించిన టిఆర్ఎస్ , పార్టీ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముందు ఒకరిద్దరు మంత్రులు ఈటేల ను విమర్శించిన ప్రస్తుతం అందరూ సైలెంట్ అయిపోయారు. కెసిఆర్ బుజ్జగించి ఆయనకు తిరిగి మంత్రి పదవి ఇచ్చి సమస్యను టిఆర్ఎస్ పరిష్కరిం చుకుంటుందని ఒక చర్చ జరుగుతోంది. అయితే ఇది జరగదు అని ఈటేల అనుచరులు పేర్కొంటున్నారు. 2) బీజేపీలో చేరడం. 3) కాంగ్రెస్ లో చేరడం 4) దగావడ్డ తెలంగాణ ఉద్యమకారుల అందర్నీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి అమరుల ఆత్మగౌరవ ఉద్యమం అంటూ కొత్త పార్టీ పెట్టడం. అయితే ఈటేల తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సి వస్తుంది కాబట్టి ముందుగా అన్ని వర్గాలను కూడగట్టుకొని ఇండిపెండెంట్ గా పోటీలో నెగ్గాలనే దానికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి ఉన్నట్లు చర్చ కూడా జరుగుతోంది.

# భారీగా పెరిగిన బెడ్స్.. సరిపడా మందుల నిల్వలు:కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రభుత్వం ఇస్తున్న హెూం ఇసోలేషన్ మందుల నిల్వలో ఎలాంటి కొరత లేదన్నారు. ఇప్పటిదాకా పెద్ద ఎత్తున ఇంటింటికి సర్వే చేస్తూ అవసరం అయిన వారికి మెడికల్ కిట్స్ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 60 లక్షల ఇళ్లలో సర్వే పూర్తి అయిందన్నారు. ఇప్పటి దాకా 2.1 లక్షల కిట్స్ అందజేసినట్లు వెల్లడించారు. ఇది ఇన్ పేషేంట్ విజిట్స్‌కు అదనమన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం వల్ల వేలాది మందిని కరోనా మహమ్మారి నుండి కాపాడగలుగుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే కొవిడ్ హెల్ప్‌లైన్ నెంబరు..

కొవిడ్ కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఒకే నంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు మంత్రి తెలిపారు. ఆక్సిజన్ సరఫరాపై చర్చించామన్నారు. డిమాండ్- సప్లై పైన వివరాలు తీసుకున్నట్లు చెప్పారు. ఆక్సిజన్ ఆడిట్ ప్రభుత్వం చేస్తుందన్నారు. జిల్లాలో కొవిడ్ నియంత్రణ చర్యల పర్యవేక్షణ కోసం మంత్రులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. మంత్రులు చేస్తున్న పర్యవేక్షణ చర్యలతో అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు.

10 లక్షల జనాభాకి వ్యాక్సినేషన్ పూర్తి..

రాష్ట్రంలో 45 ఏళ్లకు పైబడి జనాభా 92 లక్షలుగా ఉంది. ఇందులో ఇప్పటికే 38 లక్షల మంది ఫస్ట్ డోస్ తీసుకున్నారు. వీరిలో 7.15 లక్షల మందితో పాటు 3 లక్షల మంది ఫ్రంట్ లైన్ వారియర్స్ ఇప్పటికే రెండు డోసులు తీసుకున్నారు. మొత్తంగా 10 లక్షలకు పైగా జనాభా పూర్తి వాక్సిన్ తీసుకున్నారు.

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో మెరుగైన పరిస్థితి..

రానున్న రోజుల్లో కరోనా చికిత్సకు అవసరమైన మందుల తయారీదారులతో పాటు, వ్యాక్సిన్ తయారీదారులతో సమావేశమౌతాం. ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకునేందుకు సిద్ధంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం కరోనా కోసం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఇతర రాష్ట్రాల పరిస్థితులతో పోలిస్తే తెలంగాణలో మెరుగైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ చర్యలను కేంద్రం కూడా గుర్తించి ప్రశంసించింది. కరోనా కట్టడికి ఎప్పటికప్పుడు చర్యలను ముమ్మరం చేస్తూ మరింత సమగ్రంగా కార్యాచరణ తీసుకుని ముందుకు పోతామని మంత్రి కేటీఆర్ తెలిపారు.

# డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్ పై దాడి

ఆసిఫాబాద్ జిల్లా మే12(ప్రజా పాలన,ప్రతినిధి): నల్లగొండ జిల్లా డివైఎఫ్ఐ యువజన ఉద్యమం లో పనిచేస్తున్న డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెంల శ్రీధర్ పై దాడి అమానుషమని ఆయన పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆసిఫాబాద్ జిల్లా కమిటీ, జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కార్తీక్ మాట్లాడుతూ అనేక సమస్యలపై నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రజా సమస్యలపై నిరంతరం యువజన సంఘం రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తుంటే నల్గొండ జిల్లాలో ఎర్రజెండాను డివైఎఫ్ఐ భుజాన మూసుకొని పోరాటాలు చేస్తుంటే, మాడుగుల పల్లి మండల కేంద్రంలోని హమాలీ కార్మికులు అక్కడి చెరువు లో చేపలు పడుతున్నారు అని తెలిసి వారిని కలవడానికి వెళ్లిన శ్రీధర్ పై అకారణంగా పాత కక్షలు దృష్టిలో పెట్టుకుని అగ్రకుల భూస్వామ్య పెత్తందారీ లు కులం పేరుతో దూషిస్తే మంగళవారం అతని పై దాడి చేసి తల పగులగొట్టారు అని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీధర్ పై దాడి చేసిన సత్యనారాయణ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి లను పోలీసులు వెంటనే అరెస్టు చేసి, ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డివైఎఫ్ఐ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు బొర్కుటే శ్యామ్ రావు, శివ కుమార్ లు పాల్గొన్నారు.



# పిల్లల సంరక్షణ కోసం కొవిడ్ విపత్తులో బాలల సహాయ వాణి

మంచిర్యల జిల్లా ప్రతినిధి, మే 12, ప్రజాపాలన: ప్రస్తుత కరోనా నేపథ్యంలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల సంరక్షణ కోసం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా బాలల సహాయ వాణి ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి సంక్షేమ అధికారి ఉమా దేవి తో కలిసి బాలల సహాయ వాణి గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరోనా బారిన పడిన పిల్లలు, సంరక్షణ కేంద్రాలలో ఉన్న పిల్లలు, తల్లిదండ్రులు / పోషకులు కరోనా బారినపడి వదిలివేయబడ్డ పిల్లలు, నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లలకు తగు జాగ్రత్తలు సూచనలు, అవసరమైన సహాయాన్ని అందించడానికి పని దినాలలో ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, సంరక్షణ అవసరమైన పిల్లలు ఈ సహాయ వాణి న%శీ%.040-23733665 తో పాటు 24 గంటలు పనిచేసే నేషనల్ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098లో సంప్రదించి వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలం పొలంపెల్లి గ్రామంలో బాలల సంక్షేమ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంపై మండల కేంద్రంలోని కూడళ్ళలో ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అనంతరం మొబైల్ వ్యాన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సంచాలకులు జీజో, సమన్వయకర్త సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి మే 13 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి ఐసొలేశన్ కేంద్రానికి వస్తున్నా కరోనా బాధితులకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ వారిలో మనోధైర్యాన్ని పెంచాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచించారు. గురువారం నాడు స్థానిక సింగరేణి ఏరియా ఆస్పత్రిలోని ఐసోలేషన్ కేంద్రంలో సింగరేణి అధికారులు మరియు వైద్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ అసోలేషన్ కేంద్రానికి వస్తున్న కరోనా పాజిటివ్ రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పించాలని అలాగే కరోనా వ్యాధి అంటే భయపడకుండా తగిన విధంగా వారికి మనోధైర్యాన్ని కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలోని సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తానని, విధులకు హాజరవుతున్న సింగరేణి కార్మికులకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షులు వెంకట్రావు తో కలిసి ప్రభుత్వ దృష్టికి మరియు సింగరేణి యాజమాన్యం తో పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి కార్మికుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపారు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లాక్ డౌన్ కు నియోజకవర్గ ప్రజలందరూ సహకరించాలని ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు లాక్ డౌన్ ఉన్నప్పటికీ ఆ సమయంలో కూడా అత్యవసరం అని భావిస్తే బయటకు రావాలని ప్రతి ఒక్కరు విధిగా మాస్కు ధరిస్తూ భౌతిక దూరం పాటించాలని తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ ఉండాలని ఎప్పటికప్పుడు శానిటైజే షన్తో శానిటైజేషన్ చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, తెరాస నాయకులు భీమా గౌడ్, కొమ్మెర లక్ష్మణ్, టీబీజీకేఎస్ నాయకులు చెవిటి సుదర్శన్, సోకాల శ్రీనివాస్, ఏరియా ఆస్పత్రి ఫిట్ సెక్రెటరీ అనుముల సత్యనారాయణ, సింగరేణి అధికారులు, ఆసుపత్రి డాక్టర్లు డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ అనిల్, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.



## లాక్ డౌన్‌ను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ రాజిరెడ్డి

పరిగి, 12 ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా, దోమ మండల కేంద్రంలో సర్పంచ్ కె రాజిరెడ్డి పోలీస్ లతో కలిసి బుధవారం లాక్ డౌన్ ను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాపార సముదాయలు హోటల్లను తెరువనియరాదని సూచించారు. వ్యవసాయ సీజన్ కనుక రైతులను ఇబ్బందులు పెట్టొద్దని చెప్పారు. మండల కేంద్రం కనుక ఆసుపత్రి. మండల కార్యాలయాలకు వొచ్చే వారి పనిని బట్టి అనుమతి ఇచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడగళ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి:జీవన్ రెడ్డి



బీరుపూర్, మే 12 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలం తుంగూర్ గ్రామంలో సోమవారం వడగళ్ల వర్షం ఈదురు గాలులతో తుంగూర్ గ్రామానికి చెందిన ఆడెపు తిరుపతికి చెందిన కోళ్ల పౌల్ట్రీ ఫామ్ ఆదర్శ రైతు మిట్టపల్లి రాములు మ్యాడ జనార్దన్ కు చేందిన మామిడి తోట పండ్లు చెట్లు నేలపై రాలడంతో తోటలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరిశీలించారు. తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాలను ఆదుకుంటానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ వెంట ఉమ్మడి సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రచారకమిటి అధ్యక్షుడు గుడిసె జితేందర్ యాదవ్ సర్పంచ్ గుడిసె శ్రీమతి ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి బీరుపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేరుపూరి సుభాష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అడ్మిషన్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



జగిత్యాల, మే 12 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మైనార్టీ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూట్ బాయ్స్ మరియు గర్ల్స్ 5వ తరగతి అడ్మిషన్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోస్టర్ ను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో బీద బడుగు బలహీన వర్గాల మరియు ముస్లిం మైనార్టీలకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ సీఎం కేసీఆర్ వందల సంఖ్యలో మైనార్టీ, బిసి,ఎస్సీ,ఎస్టీ గురుకులాలను ఏర్పాటు చేశారని అన్నారు. గురుకులాల ఏర్పడ్డ తర్వాత విద్యార్థులకు పరీక్ష నిర్వహించి ఎంపిక చేశారని అన్నారు. గురుకులాల ద్వారా దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని నాణ్యమైన దుస్తువులు భోజన వసతి కల్పించి ప్రైవేట్ కు దీటుగా నిర్వహిస్తున్న ప్రభుత్వం అని అన్నారు. ప్రతి మైనార్టీ గురుకుల పాఠాశాలలో 25 శాతం ఇతర మతాల వారికి కూడ అవకాశం కల్పించారని విద్యార్థులలో కుల మత ప్రస్తావన లేకుండ అందరూ కలిసి మెలిసి అన్నదమ్ముల వలె కలిసి ఉండేలా లౌకిక రాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం సీఎం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ రాజేందర్ సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

## బీరుపూర్ టెంపుల్ ఈఓ కరోనాతో మృతి



బీరుపూర్, మే 12 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ముద్దం శ్రీనివాస్ కరోనాతో మంగళవారం రాత్రి మృతి చెందారు. అయన మృతి పట్ల టెంపుల్ చైర్మన్ నెరేళ్ల సుమన్ గౌడ్ ఆలయ పాలక వర్గ సభ్యులు మరియు బీరుపూర్ ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటిసి పాత పద్మారమేష్ వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు మాజీ జడ్పీటిసి కోలుముల రమణ మాజీ టెంపుల్ చైర్మన్స్ గొడుగు కేశవులు బైరవేని అంజనేయులు గోనె రమణ రావు సర్పంచు ఘర్షకుర్తి శిల్పరమేష్ గుడిసె జితేందర్ యాదవ్ తదితరులు విచారం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రేకుల షేడ్స్ ఇండ్ల బాధితులను పరమర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



బీరుపూర్, మే 12 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలంలో సోమవారం రోజున ఆకాల వడగళ్ల వర్షం ఈదురు గాలులతో ఇండ్ల రేకుల షేడ్స్ పైకప్పులు లేచి పోవడంతో సమాచారం అందుకున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. దాసరి లలిత అనే బాధిత కుటుంబానికి 3 వేల ఆర్థిక సహాయం చేసి బీరుపూర్ తహశీల్దార్ అరిఫోద్దీన్ తో మాట్లాడుతూ ప్రభుత్వపరంగ ఆదుకోవాలని జీవన్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్సీ వెంట సారంగాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్ యాదవ్ చేరుపూరి శుభాష్ ఏనుగు జోగిరెడ్డి చిర్నేని శ్రీనివాస్ బదినపల్లి శంకర్ పుదూరి రవి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

## సిటీ స్కానింగ్ పరీక్షలు 2 వేలకే - ఎమ్మెల్యే సంజాయ్ కుమార్



జగిత్యాల, మే 12 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు పట్టణాలలో రోజు రోజుకు కరోనా విజృంబిస్తుండడంతో జగిత్యాల పట్టణంలోని స్కానింగ్ సెంటర్ యాజమాన్యం అయిన డా: సతీష్ కుమార్ డా: బాస శంకర్ డా: సుజిత్ డా: సురేందర్ తో బుధవారం రోజున స్థానిక ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ చర్చించి కరోనా నిర్ధారణ పరీక్ష (సిటీ చెస్ట్)లకు 2 వేల రూపాయలు ధర నిర్ణయించగా సహకరించిన డయాగ్నొస్టిక్ సెంటర్ యాజమాన్యంకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని ఏ స్కానింగ్ సెంటర్లో అయిన ఇక నుండి 2 వేల రూపాయలు కానుంది. ప్రత్యేక ధర నిర్ణయించినందుకు ఐఎంఏ తరుపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ బెరోజ్గార్ మోర్చా పిలుపు మేరకు లంబాడి హక్కుల పోరాట సమితి



పరిగి, 12 మే ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా పరిగి నియోజక వర్గం లో భారతీయ బెరోజ్గార్ మోర్చా పిలుపుమేరకు స్థానిక కార్యాలయంలో భారతీయ విద్యార్థి మోర్చా, భారతీయ యువ మోర్చా ,లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం, బహుజన ముక్తి పార్టీ ఆధ్వర్యంలో 21వ శతాబ్దం ఆధునిక మనుధర్మ శాస్త్రం అయినా ఈవీఎం ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ ను దహనం చేయడం జరిగింది. దేశంలో పూర్వం మను ధర్మ శాస్త్రం ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల అయినా ఈ దేశ మూలనివాసులకు బానిసలను చేసింది అప్పటి మనుధర్మ శాస్త్రం ఇప్పుడు ఈవీఎం రూపంలో ఈ దేశ మూలనివాసుల హక్కులను కాలరాస్తుంది. విశ్వ రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాట ఫలితం వల్ల వచ్చిన ఓటు అనే ఆయుధాన్ని ఆధునిక మనుధర్మ శాస్త్రం అయినా ఈవిఎం మిషన్ ఓటు హక్కును జీరో చేస్తుంది. ఈ దేశంలో లో అన్ని సమస్యలకు ప్రధాన కారణం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ 8 అక్టోబర్ 2013 నాడు సుప్రీంకోర్టు ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ ద్వారా పారదర్శకమైన ఎన్నికలు జరగవని తీర్పు ఇవ్వడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పును లెక్కచేయకుండా ఎన్నికల కమిషన్ 2014లో ఓట్లను దొంగిలిస్తున్న ఈ మిషన్ ద్వారా ఎన్నికలు నిర్వహించి బిజెపి పార్టీకి అధికారంలోకి రావడానికి కేంద్ర ఎలక్షన్ కమిషన్ బాధ్యత వహించింది. కావున నిరుద్యోగము విద్య వైద్యం ప్రైవేటీకరణ కు కారణం ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ ఢిల్లీలో సుమారు ఐదు నెలల పాటు రైతులు ఉద్యమాలు చేసినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు కూడా అనిపించలేదు ఎందుకంటే ప్రభుత్వాలకు ప్రజల ఓటుతో పని లేదు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా అధికారంలోకి వస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధీమా ఉంది. అందుకే దేశంలో ఇలాంటి సమస్యకు పరిష్కారం కావడం లేదు అందుకని భారతీయ బేరోజ్గార్ మోర్చా పిలుపుమేరకు బహుజన ముక్తి పార్టీ ఆధ్వర్యంలో ఈవిఎం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషిన్ ను దహనం చేయడం జరిగిందని విద్యార్థి మోర్చా జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు గట్యా నాయక్ ,(లంబాడి హక్కుల పోరాట సమితి) బహుజన్ క్రాంతి మోర్చా జిల్లా కన్వీనర్ గోవింద్ నాయక్, (గిరిజన విద్యార్థి సంఘం) లిభారతీయ విద్యార్థి మోర్చా జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఠాకూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

## లాక్డౌన్ క్షేత్రస్థాయిలో అమలు జరగాలి:ఎస్పీ సింధూశర్మ



జగిత్యాల, మే 12 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని లాక్డౌన్ క్షేత్రస్థాయిలో అమలు జరగాలని చుశిస్తూ పర్యవేక్షణ చేస్తూ పోలీస్ అధికారులకు అవసరమైన సలహాలు సూచనలు ఎస్పీ సింధూశర్మ ఆదేశాలను జారీ చేశారు. ఉదయం 10 గంటలు దాటిన తరువాత ప్రజలను రోడ్లపైకి రానివ్వద్దని పర్యవేక్షించాల్సిన బాధ్యత పోలీస్ అధికారులపై ఉన్నదని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అడ్మిన్ ఎస్పీ కె. సురేష్ కుమార్ ఉన్నారు.

## ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజాయ్ కుమార్



జగిత్యాల, మే 12 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆవరణలో చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ మరియు గౌరీ శంకర్ ఇన్ ఫ్రా బిల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 2 భి. హెచ్.కె జగిత్యాల ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో పేషెంట్ తరపున సహాయకులకు ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సుదక్షిణదేవి ఆర్ఎంఓ రామకృష్ణ వొళ్ళెం మల్లేశం యూత్ నాయకులు కూతురు శేఖర్ ఆసుపత్రి సిబ్బంది గౌరీ శంకర్ ఇన్ ఫ్రా బిల్డ్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

బెల్లంపల్లి మే 12 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణం లోని18వ వార్డ్ కాంట్రాక్టర్ బస్తీ, షంషేర్ నగర్లోని పోచమ్మ గుడి స్థలాన్ని భూ ఆక్రమణ దారులు కబ్జా చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడని బెల్లంపల్లి అఖిలపక్ష నాయకులు ఒక ప్రకటనలో ఆరోపించారు. బుధవారం నాడు వారు మాట్లాడుతూ గత 18 సంవత్సరాల క్రితం స్థానిక పోచమ్మ గుడి ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరా క్రాంతి పథకం లో భాగంగా కార్యాలయం నిర్మించుకోవడానికి స్థలాన్ని కేటాయించగా నిధుల లేమితో నిర్మించ లేకపోవడంతో పోచమ్మ గుడి కి భక్తులు వాడుకుంటున్నారు అలాంటి స్థలాన్ని కొంతమంది భూ కబ్జాదారులు శేషగిరి మరికొంతమంది అమ్మకాలు కొనుగోలు చేస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్నారని గత కొద్ది రోజుల క్రితం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో నిర్మాణాన్ని కూల్చివేసినా తిరిగి నిర్మాణాలు చేపడుతున్నారని నిర్మాణాలు చేపడుతున్న బేని గోపాల్ కార్వా పై తక్షణమే చర్యలు చేపట్టి నిర్మాణాన్ని కూల్చివేసి తగిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు అధికారులను డిమాండ్ చేశారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 13, మే 2021

# సహకార స్ఫూర్తిని పరిరక్షించని డెయిరీ బోర్డు

విశిష్ట వ్యక్తిత్వం, అపూర్వ దాతృత్వం కలిగిన కర్ణుడు కేవలం చెడ్డ సాంగత్యం వల్ల అధర్మపరుడిగా చరిత్రలో నిలిచిపోయాడు. అదేవిధంగా సహకార పాడి వ్యవస్థలో గత ఏడున్నర శతాబ్దాలుగా ప్రపంచానికే ఆదర్శప్రాయంగా నిలిచిన అమూల్ డెయిరీ ఈనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చేతులు కలిపి, ఏపీ లోని సంగం డెయిరీతో పాటు ఇతర డెయిరీల ఆస్తులను కబళించే ప్రయత్నాలకు పాల్పడడం బాధాకరం. 1964లో నాటి ప్రధాని ఆకాంక్షల మేరకు అమూల్ తరహా మూడంచెల పాల సహకార వ్యవస్థను దేశవ్యాప్తంగా ఏర్పాటుచేసే ఏకైక లక్ష్యంతో గుజరాత్?లోని ఆనంద్‌లో ప్రారంభమైన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంటు బోర్డు (ఎన్‌డిడిబి) సైతం ఇప్పుడు సహకార స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడం శోచనీయం. పాల సేకరణ కోసం ఒక సహకార సంస్థ వేరొక సహకార సంస్థ పాలసేకరణ పరిధిలోకి ప్రవేశించి అనారోగ్యకరమైన పోటీని నెలకొల్పకుండా చూడవలసిన బాధ్యతను ఇప్పుడు ఏపీ విషయంలో ఎన్‌డిడిబి విస్మరించింది. గుజరాత్ మిల్క్ మార్కెట్ ఫెడరేషన్, దానికి అనుబంధంగా ఉన్న జిల్లా మిల్క్ యూనియన్లు, కొన్ని వేల గ్రామీణ సహకార సంఘాలు నేటికీ 1964 సహకార చట్టం ప్రకారమే నడుస్తున్నాయి. అయితే లక్షలాది పాల ఉత్పత్తిదారులకు వివిధ రకాల ప్రయోజనాలు చేకూరుస్తున్న సంగం డెయిరీ వంటి సంస్థలు తొలిసారి పరస్పర సహాయ సంస్థ (1995)గాను, ఆ తదుపరి కంపెనీగాను రూపాంతరం చెందాయి. ఇందులో కొందరి స్వార్థ ప్రయోజనాలు కూడా ఉండి వుండవచ్చు. ఈ సంస్థలకు అనుబంధంగా ఉన్న కొన్ని వేల గ్రామీణ సహకార సంఘాలు మాత్రం ఎన్‌డిడిబి నిర్దేశించినట్లు 1964 సహకార చట్టం కిందనే కొనసాగుతున్నాయి. అంటే ఒక జిల్లా యూనియన్ లేదా డెయిరీ కంపెనీని అన్యాక్రాంతం చేస్తే ఆ సంస్థ యజమానులైన పాల సహకార సంఘాల, సభ్యుల అనుమతి అవసరం లేదా?ఎంతో ముందుచూపుతో శ్వేత విప్లవ పితామహుడు డా. వర్గీస్ కురియన్ పాల సహకార సంఘాలను రాజకీయాలకు, ప్రభుత్వ బ్యూరోక్రసీకి దూరంగా ఉంచాలనే లక్ష్యంతోనే అమూల్ డెయిరీ సమీపంలో ఎన్‌డిడిబి ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచే పాలవెల్లువ పథకాన్ని ఒక మహాశ్వేత విప్లవంగా నడిపించారు. ఈ పథకాలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం పొందకుండా ఆనాడు ప్రపంచ ఆహార కార్యక్రమం కింద విరాళంగా అందిన పాలపొడి, బటర్ ఆయిల్ (వెన్న)లను పాలగా మార్చి విక్రయించగా వచ్చిన సుమారు 98 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టి, దేశవ్యాప్తంగా ప్రారంభించిన 18 జిల్లా డెయిరీలలో సంగం డెయిరీ కూడా ఒకటి. ఈ డెయిరీలు ఈరోజు కొన్ని వందల కోట్ల విలువైన పాలను ఉత్పత్తిదారుల నుంచి సేకరిస్తున్నాయి. గిట్టుబాటు ధరకే పాలను నిత్యం సేకరించడంతో పాటు పాల ఉత్పత్తిని పెంచడానికి అవసరమైన పశు వైద్య సేవలను, జాతి అభివృద్ధి సేవలను అందిస్తూ, పుష్టివంతమైన సమీకృత దాణాలను సరసమైన ధరలకు సరఫరా చేయడానికి డెయిరీలు వ్యవస్థను ఏర్పాటుచేశాయి. అంతేకాక మేలైన పశు గ్రాసాల సాగుకు సహకారం అందించడం, వార్షిక లెక్కల ద్వారా మిగిలిన నికర లాభాలను బోనస్, ధరల వ్యత్యాసం, డివిడెండు రూపాలలో సభ్యులందరికీ చెల్లించేలా కూడా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. ఇదికాక అంతకుముందు మనకు కనిపించని పటిష్టమైన ఆడిటింగ్ వ్యవస్థ, ఎంతో జాగ్రత్తగా రూపొందించిన నిబంధనావళుల వల్ల అమూల్ తరహా పాల సహకార సంఘాలు చాలాచోట్ల విజయవంతంగా లాభాలబాటలో పయనిస్తున్నాయి. అయితే 1997లో పరస్పర సహాయ సంఘంగా రూపాంతరం చెందిన సంగం డెయిరీ, 2013 జూన్ 18న 'సంగం మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్'గా మారింది. ఇది ఇప్పుడు ఒక ప్రభుత్వేతర కంపెనీ మాత్రమే. కాబట్టి ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలలో పాలసేకరణను, ఉత్పత్తుల విక్రయాలను, బిస్కెట్లు, కేకులు, ఉలవచారు వంటి ఉత్పత్తులను సైతం విక్రయించి వచ్చే లాభాలను తన వాటాదారులకు పంపిణీ చేస్తోంది. అయితే పాలసేకరణ, విక్రయ, నిర్వహణలు కొంత ప్రత్యేకంగా ఉంటాయి. లాభాలు కేవలం వ్యాపార సామర్థ్యం వల్లనే కాక పాలసరఫరాదారుల అమాయకత్వం, పాలసేకరణ వ్యక్తులు, సంఘాలు పాల్పడే మోసాల వల్ల కూడా రావచ్చు. దీనినే నిర్వాహకులు తమ వ్యాపార సామర్థ్యానికి, దక్షతకు, నిజాయితీలకు సూచికలుగా ప్రకటిస్తూ ఉంటారు కూడా!నిజమే! పాల సహకార సంఘాలలో సభ్యులుగా చేర్పించుకునే సందర్భాల్లోనూ, ఆ సంఘాలను జిల్లా సంస్థలకు అనుబంధం చేసే సందర్భంలోనూ తొలినాటి నుంచి అధికారపక్షం వారు కులాలకు, రాజకీయ వర్గాలకు అనుకూలంగా పక్షపాతవైఖరిని ప్రదర్శిస్తూ ఉంటారు. అందువల్ల ఈ సంస్థలు గత నాలుగున్నర దశాబ్దాలుగా ఒకే సామాజిక-రాజకీయ వర్గాల ఆధిపత్యంలో సంస్థల పేర్లు, రూపాలు మారినా కొనసాగుతూ ఉండివుండవచ్చు. ఈ అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నాలను కొత్త ప్రభుత్వాలు చేపట్టడంలో తప్పులేదు. అయితే తొందరపాటుతో సంఘాలను, జిల్లా యూనియన్ల పాలక వర్గాలను ప్రభుత్వం ఏకపక్షంగా రద్దుచేయటం వల్ల ప్రయోజనం కంటే ప్రభుత్వానికి వచ్చే అపఖ్యాతే ఎక్కువ. ఇటువంటి తొందరపాటు చర్యనే లోగడ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసి, కోర్టు ముందు అవమానం పొందారు. అదే తప్పిదాన్ని సంగం డెయిరీ కంపెనీ స్వాధీనం చేసుకోవడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం చేసింది. నిజమైన పాల ఉత్పత్తిదారులందరికీ పాల సహకార వ్యవస్థలో సరియైన ప్రాతినిధ్యం కల్పించే దిశగా- సహకార సంఘాలలో ఓటుహక్కుతో కూడిన పాల ఉత్పత్తిదారులను, గ్రామాలను గుర్తించి, అక్కడ సహకార శాఖకు చెందిన అధికారులతో పాటు, పాల సహకార సంఘాల ప్రత్యేకతలు తెలిసిన నలుగురైదుగురు అనుభవజ్ఞులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఈ బృందాలు గ్రామాలను సందర్శించి, సమావేశాలను ఏర్పాటుచేసి, ఆసక్తి, వనరులు, అర్హతలు కలిగిన వారికి ఆయా సంఘాలలో ప్రాతినిధ్యం కల్పిస్తే, ఇప్పటివరకు అక్రమ మెజారిటీతో అధికారం చెలాయిస్తున్న పాలకవర్గాలకు అడ్డుకట్ట పడుతుంది. ఇదే విధంగా జిల్లా యూనియన్లు, డెయిరీ కంపెనీలలో కూడా అక్రమ ఆధిపత్యాలకు కూడా చెక్ పెట్టవచ్చు. దేశవ్యాప్తంగా సహకార రంగంలో పాడి పరిశ్రమను అభివృద్ధి పరుస్తూ ప్రతి సహకార సంఘాన్ని, యూనియన్‌ను బలోపేతం చేయాల్సిన ప్రాథమిక బాధ్యతను ఎన్‌డిడిబి విస్మరించింది. దానికి కారణం అది ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలోని ఒక శాఖలో విభాగంగా ఉండడమే. వర్గీస్ కురియన్ లక్ష్యాలకు విరుద్ధంగా పనిచేయడం కూడా మరో కారణం. పాల వెల్లువ పథకం ప్రస్తుతం మిల్క్ మిషన్-1, మిల్క్ మిషన్-2గా రూపాంతరం చెంది, రెండవ దశ 2020-2025లో సుమారు 8వేల కోట్ల పెట్టుబడిని వెచ్చించనుంది. వర్తమాన వ్యవస్థలో ఈ సొమ్ములో ఎంత దుబారా కానుందో సంగం డెయిరీకి తగిన జాగ్రత్తలు పాటించకుండా చెల్లించిన సుమారు 116 కోట్ల రూపాయల ఋణమే ఒక ఉదాహరణ. పూర్తిగా సహకార స్ఫూర్తితో నడిచే సహకార సంస్థలకే ఆర్థికసాయంలో ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఎన్‌డిడిబి, డెయిరీ కంపెనీకి ఋణం అందించడం హేతుబద్ధంగా లేదు. ఆంధ్రప్రదేశ్‌లో అమూల్ పోటీ పాలసేకరణ విధానానికి అడ్డుకట్ట వేసే కనీస బాధ్యతను ఎన్‌డిడిబి విస్మరించడం శోచనీయం. అంతేకాక సంగం డెయిరీ, కృష్ణా డెయిరీ, విశాఖ డెయిరీలు తప్ప ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన అన్ని డెయిరీ ఆస్తులకు నామమాత్రపు వార్షిక అద్దెను నిర్ణయించి, అమూల్‌కు లీజుకు ఇవ్వాలనే ఆలోచన కూడా సమర్థనీయం కాదు. వాస్తవానికి ఎన్‌డిడిబి రంగంలోకి దిగి నష్టాలతో నడుస్తున్న కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం వంటి డెయిరీలను నిపుణులైన తన అధికారులతో నడిపించాలి. తర్వాత సక్రమంగా సహకార సంఘాలను, యూనియన్లను ఏర్పాటుచేసి రెండు మూడేళ్ల తర్వాత ఆయా పాలక వర్గాలకు టర్న్‌కీ ప్రాతిపదికన ఆయా డెయిరీలకు స్వాధీనం చేయవచ్చు. ఈ డెయిరీలకు ఇప్పటికే కోట్లాది రూపాయల విలువైన స్థలాలను, యంత్రాలను రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎన్‌డిడిబి కూడా అందించింది. బలహీనమైన సంఘాలను, సంస్థలను కాపాడాల్సిన ఎన్‌డిడిబి- అమూల్ వంటి సంస్థ చేతికి సహకార డెయిరీ వ్యవస్థను అప్పగించడం పులి నోటికి గొర్రెను అందించడమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లా పాడి రైతుల పట్ల నిజంగా అంత ప్రేమ ఉంటే అమూల్ కంపెనీకి బదులుగా ఎన్‌డిడిబిని సంప్రదించి నష్టాల బాటలో ఉన్న డెయిరీల పునరుద్ధరణకు కృషి చేయాలి. ముఖ్యంగా పాలలో ఉప్పుగల్లు వంటి రాజకీయాలను ఈ సహకార డెయిరీలకు దూరంగా ఉంచాలి.

## ఆక్సిజన్ అందకుంటే అంతే సంగతులు

పవిత్రంమైనది గంగ
పావనమైనది గంగ
పాపాలను తొలగించేది గంగ
ఐనవారి అండలేకుండా
కన్నవారి కడచూపుకు నోచని
కర్మఖాండను ఖాతరు చేయకుండా
కరోనా శవాలను గంగలో
కలిపిన పున్యాత్ములెందరు?

నాడు వెంటిలేటర్ల కొరత
నేడు ఆక్సిజన్ కొరత
కారణం ఏదైనా! కరోనా కట్టడి లేకుంటే
కాటికి చేరడం ఖాయమంటున్నారు.

కోఠి, రియా, టిమ్స్, గోవా...
ఆసుపత్రి ఏదైనా!
ఆక్సిజన్ అందక
ఆగిన గుండెల వ్యధలెన్నో!

పెద్ద-చిన్న, ధనిక- పేద,
రాజు-బంటు, మతం ఏదైనా,
ప్రాంతం ఏదైనా! ప్రాణులందరికి
ప్రాణ వాయువు ఒక్కటేగా!

కరోనాకు మందు కనిపెట్టామని
సంబుర పడాలా!
పద్దెనిమిది పైబడినా
కనుచూపు మేరలో కరోనా టీకా
కనిపించడం లేదని ఆరాటపడాలా!


తెలుగు రాష్ట్రాల మధ్య
తెరలు లేవన్నారు నాడు,
ఆపదలో ఉన్న అంబులెన్స్ లెన్నో
హద్దు దాటలేదు నేడు!

కరోనాను ఖతం చేయాలని
రాష్ట్రంను లాక్ డౌన్ చేస్తే
బోసిపోయె మందుల దుఖానాలు,
మందులేకుండా ఐసోలేషనా అంటూ
బారులు దీరారు బ్రాందీ షాపుల ముందు
మందు ఏరులా! కరోనా హోరులా!

- వెంకట్ తాల్క, భువనగిరి.

# లక్షిత లాక్‌డౌన్‌లే శ్రేయస్కరం

కొవిడ్ ఒక మహా విపత్తుబీ దాని నివారణకు లాక్‌డౌన్ విధిస్తే ఆర్థిక సంక్షోభం, విధించకపోతే మృత్యుతాండవం! ఈ రెండు సంభావ్య ఆపదల మధ్య మన విధాన నిర్ణేతలూ, మనమూ ఎటూ పాలుపోక కొట్టు మిట్టాడుతున్నాం. లాక్‌డౌన్ విధించకపోవడం వల్ల ప్రజల మరణాల సంఖ్య పెరిగిపోతుందని, పర్యవసానంగా ఆర్థికాభివృద్ధి మందగతిలో పడుతుందని 'ఫ్రాంక్ ఫర్ట్ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్' అధ్యయనపత్రం ఒకటి వివరించింది. లాక్‌డౌన్ విధిస్తే ఆర్థిక కార్యకలాపాలు స్తంభించిపోతాయిబీ కొంతకాలం తరువాత ఆర్థికం మెరుగుపడినప్పటికీ ఆర్థికాభివృద్ధి అడుగంటిపోతుంది. అమెరికాలో మూడు రాష్ట్రాల- అరిజోనా, టెక్సాస్, ఉటాష్-లో లాక్‌డౌన్ విధించలేదు. కొవిడ్ మహమ్మారి ఒక 'మహోద్యమంలా పాకింది'బీ అమెరికాలోని ఇతర రాష్ట్రాలలో కంటే ప్రస్తావిత మూడు రాష్ట్రాలలోనే ఆర్థికవ్యవస్థలు అతలాకుతలమయ్యాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే లాక్‌డౌన్ విధించకపోయినా ఆర్థిక జీవనం సరిగా లేదు. స్కాండినేవియన్ దేశాలు స్వీడన్, డెన్మార్క్‌ల అనుభవాలను కూడా చూద్దాం. స్వీడన్‌లో లాక్‌డౌన్ విధించలేదు ప్రతి ఒక్కరూ ఐచ్ఛికంగా మాస్క్ ధరించడాన్ని, సామాజిక దూరాన్ని పాటించడాన్ని ప్రోత్సహించారు. డెన్మార్క్‌లో లాక్‌డౌన్ విధించారు. స్వీడన్‌లో మరణాల సంఖ్య డెన్మార్క్‌లో కంటే ఐదు రెట్లు ఎక్కువగా ఉంది. దీన్ని బట్టి లాక్‌డౌన్ విధించడం తప్పనిసరి అనే వాస్తవాన్ని స్కాండినేవియన్ దేశాల అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. బ్రిటన్‌లో లాక్‌డౌన్ విధించడంలో సంభవించిన జాప్యం మరణాల సంఖ్య అధికంగా ఉండడానికి దారితీయడంతో పాటు ఆర్థిక వ్యవస్థను ప్రతి కూలంగా ప్రభావితం చేసిందని ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయం, వైలే క్లినికల్ ప్రాక్టీస్ పరిశోధనా పత్రాలు వెల్లడించాయి. కొవిడ్ నియంత్రణకు లాక్‌డౌన్‌ను విధిగా విధించి తీరాలని ఈ అధ్యయనాలు అన్నీ సూచిస్తున్నాయి. లాక్‌డౌన్ విధించకపోవడం వల్ల ఆర్థిక కార్యకలాపాలను తక్షణవే నిలిచిపోవు. తద్వారా ఆర్థికవ్యవస్థ పురోగతికి దోహదం జరుగుతుంది. అయితే లాక్‌డౌన్ విధించకపోవడం వల్ల పెచ్చరిల్లే పోయే మరణాల రేటు ఆర్థిక వ్యవస్థను శీఘ్రగతిన ప్రభావితం చేస్తుంది. లాక్‌డౌన్‌ను ఏ కార్యకలాపాలపై విధించాలో, ఏ కార్యకలాపాలపై విధించకూడదో నిర్ణయించుకోవడం కూడా చాలా ముఖ్యం, తప్పనిసరి కూడా. వివిధ ప్రాజెక్టుల వ్యయాలు, ప్రయోజనాలను ఆర్థిక వేత్తలు విశ్లేషిస్తారు. రకరకాల కార్యకలాపాలను లాక్‌డౌన్ చేయడంలో వ్యయాలు, ప్రయోజనాలను కూడా వేర్వేరుగా అంచనా వేయవచ్చు. ఉదాహరణకు ఒక పాఠశాలబీ బస్సు, రైలు, విమాన ప్రయాణాలు, రెస్టారెంట్లు, సినిమా హాళ్లు, వీధి చివరి సంతలు, వస్తు తయారీ కార్యకలాపాలలోనూ లాక్‌డౌన్ అమలు వ్యయాలు, ప్రయోజనాలను వేర్వేరుగా లెక్కకట్టవచ్చు. వ్యయాలు అధికంగా ఉండి లాభాలు తక్కువగా ఉండే కార్యకలాపాలపై లాక్‌డౌన్ విధించాలి. ఇతర కార్యకలాపాలను అనుమతించవచ్చు. ఉదాహరణకు సినిమా హాళ్ల నిర్వహణ వ్యయాలు అధికంగా ఉంటాయి. పరిమిత ప్రదేశంలో ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో ఒక మూసిన ప్రదేశానికి పరిమితం చేయబడతారు. దీనివల్ల ఆర్థిక కార్యకలాపాలకు జరిగే చేర్పు ఏమీ ఉండదు గనుక ప్రయోజనాలు నామ మాత్రవే. ఇటువంటి కార్యకలాపాలపై లాక్‌డౌన్ విధించవచ్చు. దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలను సమకూర్చే పాఠశాలలు పని చేసేందుకు అనుమతించాలి. నిశ్చిత కార్యకలాపాల విషయంలో బహుళ సంభావ్య పరిస్థితులు నెలకొంటాయి. పాఠశాలలకు సంబంధించి ఈ క్రింద పేర్కొన్న వేర్వేరు సందర్భాలలో వ్యయాల, ప్రయోజనాలను అంచనా వేయవచ్చు. అవి: (1) సంపూర్ణ లాక్‌డౌన్‌బీ (2) ఈ-లెర్నింగ్‌తో సంపూర్ణ లాక్‌డౌన్‌బీ (3) లాక్‌డౌన్ విధించకుండా టెస్టింగ్, ట్రేసింగ్ ముమ్మరంగా జరపడంబీ (4) టెస్టింగ్, ట్రేసింగ్ లేకుండా లాక్‌డౌన్ విధించడం. ఈ వేర్వేరు సందర్భాలలో ప్రాథమిక, మాధ్యమిక, విద్యకు, ఉన్నత విద్యకు సంబంధించిన వ్యయాల, ప్రయోజనాలను విడివిడిగా విశ్లేషించవచ్చు. అంతేకాకుండా రెసిడెన్షియల్, నాన్-రెసిడెన్షియల్ పాఠశాలల విషయంలో కూడా వ్యయలాభాలను మదుపు చేయవచ్చు. ఈ బహుళ ప్రత్యామ్నాయాలను కచ్చితంగా అంచనావేసి, వాటిలో ఉత్తమమైన వాటిని అమలుపరచాలి. లాక్‌డౌన్‌ల ఆర్థిక ప్రభావం తీవ్రంగా ఉంటుందనిబీ కాయకష్టంతో బతికే పేదలు, స్థిర ఆదాయం గల మధ్యతరగతి ప్రజలు, ధనికులపై ఒకే రీతిలో ఉండబోదని, నిరుపేదలు నికృష్ట పరిస్థితులలోకి నెట్టివేయబడతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుడు డేవిడ్ నవార్రో నొక్కి చెప్పారు. లాక్‌డౌన్ వల్ల పేదలకు ఆహారం అందుబాటులో ఉండదని ఆయన అన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో వారు లాక్‌డౌన్‌ను ఉల్లంఘించడం ఖాయమని నవార్రో స్పష్టం చేశారు. బతకాలంటే చట్ట విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పనిసరి చేసే పరిస్థితులను పేదలకు లాక్‌డౌన్‌లు కల్పిస్తాయి.




ఫలితంగా ఆకలి దప్పులతో మాడిపోయే జనులు ఎటువంటి పనులకైనా సిద్ధమవుతారు. ఇది వాంఛనీయం కాదు.

క నం క

లాక్‌డౌన్‌లను కచ్చితంగా అమలుపరుస్తూ అదే సమయంలో పేదలకు నేరుగా నగదు బదిలీ చేసి తీరాలని హార్వర్డ్ విశ్వవిద్యాలయం అధ్యయనం ఒకటి స్పష్టం చేసింది. మహమ్మారి కష్ట నష్టాలను అధిగమించేందుకు చిన్న పరిశ్రమలకు, బాధిత ప్రజలకు రుణాలు సమకూర్చడం వల్ల ప్రయోజనమేమీ లేదని ప్రతిష్ఠాత్మక 'లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్' పరిశోధనా పత్రం ఒకటి స్పష్టం చేసింది. ఆర్థిక కార్యకలాపాల పునరుద్ధరణ సత్వరవే జరిగే అవకాశం ఎంత మాత్రం లేనందున రుణ సహాయం పొందిన వారు ఆ రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించలేరు. ఈ పరిస్థితుల్లో ఆ రుణాలను మాఫీ చేయడం ప్రభుత్వాలకు తప్పనిసరి అవుతుందని, ఈ చర్య ఆర్థిక వ్యవస్థపై మరింత భారాన్ని మోపుతుందని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ పరిశోధకులు వాదించారు. మరి మార్గాంతరవేమిటి? కొత్త పరిస్థితులకు అనుగుణంగా కొవిడ్ ప్రతి ఘటనా వ్యూహాలలో మనం మార్పులు చేర్పులు చేసుకోవాలి. వివిధ కార్యకలాపాలకు సంబంధించి భిన్న భిన్న లాక్‌డౌన్‌లను అమలుపరచాల్సిన అవసరం ఉన్నది. అదే సమయంలో పేదలకు నేరుగా నగదు బదిలీ చేయాలి. ఇలా జరిగినప్పుడు మాత్రమే మనం మహమ్మారిని సంపూర్ణంగా అధిగమించగలుగుతాం.





## అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు:ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రపురం, మే 12, ప్రజాపాలన ప్రతినిధి:ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని పటాన్చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ – అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సాయి కాలనీల మధ్య కోటి యాభై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన బాక్స్ డ్రైనేజ్ కం కల్వర్టును ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అమీన్పూర్ మున్సిపాలిటీ నుండి జాతీయ రహదారికి అనుసంధానం చేసే లింక్ బ్రిడ్జి లను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తున్నట్లు ఆయన తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు కూరగాయలు పంపిణీ



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రంలోని ప్యాసింజర్ ఆటో డ్రైవర్లకు గొలుసుల శాంతి నర్సింహా సౌజన్యంతో కూరగాయలు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డేగల పాండు యాదవ్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిటిపాముల సత్యనారాయణ,బిసి సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలేపాక సత్యనారాయణ,ఆటో యూనియన్ అధ్యక్షుడు ఆదిమూలం రమేష్,నానచెర్ల వెంకటేష్,మైసోళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కరోనా టీకాను తీసుకోవాలి:మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, మే12 (ప్రజాపాలన ప్రతినిధి) : కరోనా వైరస్ వ్యాప్తి విజృంభిస్తున్న నేపథ్యంలో 45 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కరోనా టీకాను తీసుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సూచించారు. ఈ మేరకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేషన్ పరిధిలో రెండవ డోస్ కరోనా టీకాను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లాక్ డౌన్ ను ప్రతి ఒక్కరూ పాటిస్తూ, కరోనా వైరస్ వ్యాప్తి నివారణలో ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టుమెన్ అతేన్టికేషన్ తోనే ఫించన్ల పంపిణి:సర్పంచ్ కె రాజిరెడ్డి

పరిగి, 12 మే ప్రజా పాలన ప్రతినిధి : ఆసరా పించన్ దారులకు కరోనా వైరస్ సోకకుండా పోస్టుమెన్ అతేంటికేషన్ ద్వారా లబ్ధిదారులకు దోమ గ్రామ పంచాయతీలో ఫించన్ పంపిణి చేయటం జరిగింది అన్ని సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి తెలిపారు.ప్రతి లబ్ధిదారులు వారి వేలిముద్రతో ఫించన్ పొందే వారని ప్రస్తుతం వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నందున ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల పోస్ట్ మెన్ తెలుపడంతో సర్పంచ్ రాజిరెడ్డి ఫించన్ల పంపిణి పర్యవేక్షించి ప్రతి లబ్ధిదారుని కు అందే విదంగా చూడాలని సర్పంచ్ పోస్ట్ మెన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.



# ఎల్లవేళలా అందుబాటులో అధికారులు ఉంటూ, ప్రజలకు మనోధైర్యం కల్పించాలి



బాలపూర్:(ప్రతినిధి) ప్రజాపాలన : కరోనా తీవ్రత నేపథ్యంలో ప్రజలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లాలో కరోనా భాదితులకు అండగా ఉండాలని, సకాలంలో చికిత్స అందలేదని ఫిర్యాదులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కరోనా నియంత్రణకు రంగారెడ్డి జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై బుధవారం నాడు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...... రంగారెడ్డి జిల్లాలోని 3 , 41 ,931 మంది కుటుంబాల్లో ఫీవర్ సర్వే నిర్వహిస్తే 5 , 104 మందికి జ్వరం ఉందని తెలిసిన వెంటనే అవసరమైన మందులను, కరోనా కిట్లను అందజేశామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం 130 ప్రైవేట్ హాస్పిటల్స్, 3 ప్రభుత్వ ఆసుపత్రులలో కరోనా బాధితులకు చికిత్స లభిస్తున్నదని మంత్రి తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 6 , 91 , 468 మందికి కరోనా పరీక్షలు నిర్వహించామని, ప్రస్తుతం 6 ,316 ఆక్టివ్ కేసులు ఉన్నాయని వెల్లడించారు. జిల్లాలో అవసరమైన మేరకు రేమిడిస్వీర్ ఇంజక్షన్లతో పాటు అవసరమైన మందులను సిద్ధంగా అందుబాటులో ఉంచామని, మందులను కావాల్సినంత సరఫరా చేస్తున్నామని మంత్రి అన్నారు. కరోనా లక్షణాలు కనిపించిన వెంటనే ప్రతి ఒక్కరూ పరీక్ష చేసుకోవాలని, పాజిటివ్ అని తేలితే వెంటనే మందులను స్వీకరించాలని చెప్పారు. కరోనా వచ్చిన వెంటనే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రోగులకు మనో ధైర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పని చేస్తూ ఈ కష్ట కాలాన్ని అధిగమించాలని అధికారులను కోరారు. జిల్లా స్థాయిలో వేసిన కమిటీలు తమ దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ప్రజల క్షేమం కొరకే తప్పనిసరి పరిస్థితుల్లో లాక్ డౌన్ విధించడం జరిగిందని, ఇంకా ఈ లాక్ డౌన్ లో ఏమి చేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందో చూసి అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పరీక్షలు చేసుకుని ఇంట్లో ఉండేవాళ్ళు చాలా మంది పేదవాళ్ళు కావున ఎక్కువ ఐ సోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎక్కడి రోగులకు అక్కడే పూర్తి స్థాయి వైద్యం, చికిత్స అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. లాక్ డౌన్ సమయంలో వ్యవసాయానికి మినహాయింపు ఇచ్చినందున రైతులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అధికారులను కోరారు. సీఎం కేసిఆర్ గారు పెద్ద మనసుతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, ఈ ప్రక్రియకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని ఆమె అన్నారు. పటిష్టంగా ఈ కరొనాను కట్టడి చేసేందుకు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. వెంటిలేటర్లు, ఔషదాలు, ఆక్సిజన్ ఎంత సమకూర్చినప్పటికీ ప్రజా చైతన్యంతోనే కరోనా మహమ్మారిని రూపుమాపగలమని మంత్రి అన్నారు. కోవిద్ ఉదృతమవుతున్న ఈ సమయంలో ప్రజలకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని అన్నారు. ప్రతీ ఒక్కరు మాస్క్ పెట్టుకునే విధంగా, భౌతిక దూరం పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ దిశలో ప్రజలను చైతన్య వంతులను చేయాలనీ పిలుపునిచ్చారు. జిల్లా స్థాయి అధికారులందరూ కోవిడ్ కేంద్రాలను సందర్శించి రోగులకు కూడా ధైర్యాన్ని అందించాలని కోరారు.

కరోనాకు చికిత్స అందిస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమానులతో మీటింగ్ పెట్టీ సమన్వయం సాధిస్తామని మంత్రి తెలిపారు. కరోనా నివారణ పద్ధతులు, వాక్సినేషన్ పై మరింత అవగాహన పెంపొందించాలని కోరారు. లాక్ డౌన్ వల్ల రెండో విడత వాక్సిన్ తీసుకొనే వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రంగారెడ్డిజిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వరాజ్య లక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లాక్ డౌన్ కు ప్రజలందరూ సహకరించాలి : వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ మే 12 ప్రజాపాలన బ్యూరో : పలు వ్యాపార దుకాణాలలో ఎక్కువ మంది గుమి కూడవద్దని, ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి, భౌతిక దూరాన్ని పాటించాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హితవు పలికారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఉదయం 10 గంటల నుండి లాక్ డౌన్ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో కాలినడకన తిరుగుతూ పలు వ్యాపార దుకాణాలను రైతు బజార్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బజార్ లో ఎక్కడ వేసిన చెత్త అక్కడ్డే ఉండడం తీవ్రర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లిపోయిన కూరగాయలు అక్కడే ఉండడం చూసి అవాక్కయ్యారు. ఎప్పటికప్పుడు వ్యర్థ పదార్థాలను తొలగించి శుభ్రం చేయించాలని మున్సిపల్ కమీషనర్ బుచ్చయ్య బుచ్చయ్యను మార్కెట్ కమిటీ సిబ్బందిని ఆదేశించారు.



ప్రజలు ఎక్కువగా గుమి కూడ కుండ ఉండడానికి రైతు బజార్ లోనే ఖాళీగా ఉన్న షెడ్డులో కూర్చోవచ్చని అమ్మకం దారులకు తెలిపారు. కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేసిన లాక్ డౌన్ కు వ్యాపారస్తులు, ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, కౌన్సిలర్ కృష్ణ, నాయకులు రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నర్సు దినోత్సవ శుభాకాంక్షలు:గొల్లపల్లి మండల ఎంపీపీ నక్కశంకర్



గొల్లపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాపాలన ప్రతినిధి): ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సు సమాజ సేవకురాలు మే12 న జయంతిని ప్రపంచం ఆమెసేవకు గుర్తింపు గౌరవంగా నేడు ?అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకుని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ఎంపీపీ నక్క శంకర్ నర్సులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రోగులకు వైద్య చికిత్స అందించే సమయంలో ?ఎంతో సహనంతో, తల్లిలాగా ప్రేమతో, సాంత్వన చేకూర్చే సిస్టర్ల త్యాగం మానవీయమైనదని ఎంపీపీ కొనియాడారు. కరోనాతో ప్రపంచం అల్లకల్లోలమైపోతున్న నేటి విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి కరోనా రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్య సేవలందిస్తున్న నర్సుల రుణం తీర్చుకోలేనిదని మనస్ఫుపూర్వక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు.

## రెండవ కోవిడ్ వాక్సిన్ కేంద్రాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ జాన్సామ్సన్ మేయర్ జక్క



మేడిపల్లి, మే12 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనంగా రెండవ కోవిడ్ వాక్సిన్ కేంద్రాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డి.జాన్ సామ్సన్ ప్రారంభించారు. పీర్జాదిగూడ నగర పాలక సంస్థలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వాక్సినేషన్ సెంటర్ లో ఎక్కువ మందికి టీకా వేసే సదుపాయం లేనందున విపరీతంగా పెరుగుతున్న కరోనా కేసులను దృష్టిలో ఉంచుకొని అదనంగా రెండవ వ్యాక్సినేషన్ సెంటర్ మంజూరు చేయాలని కోరగా స్పందించి వాక్సినేషన్ సెంటర్ ఏర్పాటుకు తమ వంతు సహకారం అందించిన మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ జిల్లా వైద్యాధికారికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం మేయర్ జక్క వెంకట్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ డి.జాన్ సామ్ సన్, డిఎంహెచ్ఓ డా.మల్లికార్జున్ రావులు కోవిడ్ కేర్ సెంటర్ ను సందర్శించి వారికి కల్పిస్తున్న వసతులు, అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, డాక్టర్ అనిల్, కార్పొరేటర్లు కే. సుభాష్ నాయక్, బొడిగే స్వాతి, బచ్చ రాజు, వీరమల్ల సుమలత, మద్ది యుగేందర్ రెడ్డి, అలువాల సరిత, పిట్టల మల్లేష్, ఎన్. మధుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, చెరుకు వరలక్ష్మి, నాయకులు బొడిగే కృష్ణా గౌడ్, వీరమల్ల సత్యనారాయణ, బండారు రవీందర్, అలువాల దేవేందర్ గౌడ్, చెరుకు పెంటయ్య గౌడ్, జావిద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పుస్తెలు మట్టెలు అందజేసిన గొల్లపల్లి సర్పంచ్ నిశాంత్ రెడ్డి



గొల్లపల్లి, ఏప్రిల్12 (ప్రజాపాలన ప్రతినిధి):గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన చెవులమద్ది భూమవ్వ గంగయ్యల కూతురు అనిత పెళ్లికి గొల్లపల్లి సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి అండ్ మిత్రులు పెద్దమనస్సుతో ముందుకొచ్చి పుస్తెలు మట్టెలు పెళ్లికి కానుకగా అమ్మాయి తల్లిదండ్రులకు అందజేసి తనదాతృ ?త్వాన్ని చాటుకున్నారు. ?అనంతరం సర్పంచ్ మాట్లాడుతు ఈ అవకాశం నాకు నామిత్రులకు రావడం ఎంతో సంతృప్తి నిచ్చిందని పెళ్లి అనేది నూరేళ్ళ జీవితం ప్రజాప్రతినిధిగా నాకు అట్టి భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాతోభాగస్వామ్యం చేయాలని నా తోసహకరించిన తోటి మిత్రులు హితులు ముస్కు కరుణాకర్ రెడ్డి రెడ్డి సంఘం గొల్లపల్లి అధ్య క్షులు పీసు తిరుపతి రెడ్డి సంద వేణి ప్రభాకర్ సజ్జనపు శ్రీనివాస్ నల్ల మహిపాల్ రెడ్డి క్యాస సతీష్ లకు లబ్ధిదారు కుటుంబ సభ్యులు పెళ్లికి కోవిడ్ సమయంలో సహకరించి ఆదరించిన పెద్దలందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## లాక్ డౌన్ ఉల్లంగిస్తే చర్యలు తప్పవు:రాయికల్ ఎస్సై జె.ఆరోగ్యం



రాయికల్, మే 12(ప్రజాపాలన ప్రతినిధి):కరోనా కట్టడి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విధించిన లాక్ డౌన్ ని దృష్టిలో ఉంచుకొని రాయికల్ పట్టణ మరియు మండల ప్రజలకు,వ్యాపారస్తులకు కరోనా మహమ్మారి రోజురోజుకి విజృంభిస్తున్న తరుణంలో ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకే ప్రజలు తమయొక్క కార్యాక్రమాలు మరియు అవసరాలు ముగించుకోవాలని వ్యాపారస్తులు తమ యొక్క దుకాణాలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకే ఓపెన్ చేసి ఉంచాలని , లాక్ డౌన్ నిబంధనలు ఎవరైనా అతిక్రమించిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోబడును. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరైనా అనవసరంగా ఉదయం 10 గంటల తర్వాత బయటికి వస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకోబడునని రాయికల్ ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు



# అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మద్దెల శివ కుమార్





భద్రాద్రి కొత్తగూడెం, మే 12, ప్రజాపాలన ప్రతినిధి:నర్సులు రోగులకు అందించే ఆప్యాయత అనురాగం అంకిత భావంతో కూడిన నిరంతర సేవలు అద్భుతములి లిఅమోఘంము అపూర్వము అనితర సాధ్యము చారిత్రాత్మకం భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్. కన్నతల్లి మనకు జన్మనిస్తే సుదీర్ఘమైన జన్మలో వచ్చే వ్యాధులు రోగాలు ప్రాణాపాయ స్థితి లలో మనకు అండగా నిలబడి ఆప్యాయత అనురాగం తో కూడిన అంకితమైన సేవలందించి వ్యాధి నయమైన వరకు మన తో వెన్నంటి ఉండి మన బంధువులు సొంత వాళ్ళు నిరాకరించిన కూడా మనలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించి పునర్జన్మ నిచ్చే నర్సులు నిజమైన ప్రాణదాత లని వారి అపూర్వమైన సేవలు అభినందనీయమని చారిత్రాత్మక మని అందువలననే అభిమానంతో గౌరవంతో ఇటీవల తాము తమ సంఘం తరపున పెద్ద ఎత్తున నర్సులను వైద్యులను వైద్య సిబ్బందిని ఘనంగా సత్కరించి అభినందించి బహుమతులు అందజేయడం జరిగిందని భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్ ప్రశంసించారు. 12 05 2021 పవిత్రమైన నర్సింగ్ వృత్తికి %జూ%ఆదర్శప్రాయంమైన మార్గదర్శకత్వాన్ని అందించి రోల్ మోడల్ గా నిలిచిన ద లేడీ విత్ ద లాంప్ స్వర్గీయ ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినమైన ఈరోజు ప్రపంచవ్యాప్తంగా నర్సుల దినోత్సవంగా జరుపుకోవడం సముచితమని మద్దెల అన్నారు యుద్ధాలు జరిగినప్పుడు గాయపడ్డ జవాన్లకు సేవలు అందించడం లోనూ ఎవరూ దగ్గరికి తీయని వ్యాధిగ్రస్తులను కుష్టు రోగుల ను గర్భిణీ స్త్రీలను హెచ్ఐవి రోగులను ఇంకా ఎటువంటి రోగగ్రస్తులనూ ఐనా ఆదరించి అక్కున చేర్చుకుని వైద్య సేవలు అందించే నర్సులు నిజంగా దేవదూతలని మద్దెల అభివర్ణించారు. మరి ముఖ్యముగా ఈ కరోనా మహమ్మారి ఉపద్రవం లోనూ తండ్రి కొడుకును భార్య భర్తను అక్క చెల్లెల్ని అంటుకోని మానవ సంబంధాలు అంతరించిపోయిన ఈ మారణహోమంలో సైతం ప్రాణాలను పణంగా పెట్టి వైద్య సేవలు అందించే ఈ నర్సుల కీర్తిప్రతిష్టలు సేవలు సూర్యచంద్రులు ఉన్నంత వరకు చారిత్రాత్మకంగా నిలిచి ఉంటాయని మద్దెల ఉద్ఘాటించారు. లిఆ అభిమానము ఆ గౌరవంతోనే నర్సు వృత్తిని చేపట్టిన కుమారి ఎస్తేరు రాణిని ఆ ప్రభువు సంకల్పంతో ఆదర్శ ప్రేమ వివాహం చేసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని మద్దెల ఆనందం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ నర్సులలి లిదినోత్సవ శుభాకాంక్షలను తెలియ చేసిన వారిలో మద్దెల తో పాటు జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ గొల్లపల్లి దయానంద రావు సంఘ నాయకులు మందా హనుమంతు కు కూనపాటి శ్రీనివాన్ సబ్బవరపు మధుసూదన్ చిన్ని కోలపూడి ధర్మరాజు అంతోటి పాల్ పొన్నెకంటి సంజీవ రాజు సంఘం సలహాదారులు సింగరేణిలి లిఏరియా లైజన్ ఆఫీసర్ శ్రీ కలవల చంద్రశేఖర్ ప్రముఖ న్యాయవాది అభ్యుదయవాదిలి లిఅబ్దుల్ రజాక్ ప్రముఖ కళాకారులు సింగర్ సింగరేణి అపర బాలు అల్లి శంకర్ ప్రముఖ సంగీత దర్శకుడు మా రపాక కృష్ణస్వామి సినీ నటులు టి ధనరాజ్ ఉప సర్పంచ్ దుర్గేష్ లావుడియా సత్యనారాయణ మూడు బాలు నాగేందర్ బుస్సిలి లిఅంతోటి రాజు స్టీవెన్ జోసఫ్ తోత మహిళా నాయకురాలు బడి కల పుష్పలత జోగు రమాదేవి కొదురుపాక మీనాక్షి నక్క సృజన మాట్ల గాయత్రి కృపా వేణి మందా చంద్రకళ తదితరులు ఉన్నారు.



బాసర ఆలయం

# బాసర ఆలయం మూసివేత

**గర్భగుడికి తాళాలు వేసిన అర్చకులు**
**అపచారం అంటూ మండిపడుతున్న భక్తులు**

బాసర, మే 12, ప్రజాపాలన ప్రతినిధి:నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంహొబాసర ఆలయంలో అపచారంహొజరిగింది. లాక్ డౌన్ కారణంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆలయాన్నీ మూతపడ్డాయి. భక్తులెవరికీ అనుమతి లేదని ఆలయ సిబ్బంది, అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే బాసర ఆలయంలో మాత్రం లాక్‌డౌన్ పేరుతో అపచారం వెలుగుచూసింది. మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రంలో లాక్ డౌన్ విధించాలని తీసుకున్న నిర్ణయం మేరకు ఆలయ అధికారులు బాసర ఆలయాన్ని పది రోజులపాటు మూసివేశారు. అయితే భక్తులకు దర్శనానికి అనుమతి ఉండదని అమ్మవారి ఆలయంలో పూజలు మాత్రం యధావిధిగా కొనసాగుతాయని ఆలయ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. అన్ని ఆలయాల్లో కూడా ఈ విధంగానే చేస్తున్నారు. కేవలం ఆలయ పూజారులు మాత్రమే వచ్చి గుడిలో పూజలు చేసుకొని వెళుతున్నారు. అయితే ఏ ఆలయంలో కూడా గర్భగుడికి మాత్రం తలుపులు వేయరు. అయితే బాసర అమ్మవారి ఆలయంలో మాత్రం ఏకంగా గర్భగుడికే ఆలయాధికారులు తాళం వేశారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, హారతి నిర్వహించిన అనంతరం లాక్ డౌన్ పేరిట ఆలయ గర్భగుడికి తాళం వేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆలయ అధికారుల ఓవరాక్షన్ పై అమ్మవారి భక్తులు మండిపడుతున్నారు.

# రంజాన్ కిట్టూ ముస్లిం సోదర, సోదరీమణులకు పంపిణీ



బాలపూర్:(ప్రతినిధి) ప్రజా పాలన : కెసిఆర్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందజేయడానికి మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎంతో చొరవ తీసుకుంటున్నట్లు కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15 వ , 30 వ డివిజన్ లాలో తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ గారు మైనార్టీల ముస్లిం సోదరులకు రంజాన్ కిట్టు పంపిణీ చేయడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం మన స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారి ఆదేశాల మేరకు వివిధ డివిజన్లలో ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజాన్ కిట్టు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ ప్రేమిల యాదగిరి ముదిరాజ్ వాళ్ల చేతుల మీద బుధవారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధ.ులు మాట్లాడుతూ... కెసిఆర్ ప్రభుత్వం పేదలకు ఎప్పుడు అండగా ఉంటూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు



పేదలకు అందజేయడానికి కృషి చేస్తున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రా రెడ్డి ఎంతో చొరవ తీసుకొని కార్పొరేషన్ అభివృద్ధికి పాటు పడుతున్నారని ప్రజా ప్రతినిధులు కాలనీ వాసులకు తెలియజేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ పవిత్రమైన పండుగ అని చెప్పారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చెయ్యని సంక్షేమ పథకాల్లో తెలంగాణ ప్రభుత్వానికి సాటిలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నవీన్ గౌడ్ తో పాటు అక్కడ ఉన్న స్థానిక టిఆర్ఎస్ నాయకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 31 మందికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం 64 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 31 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హెూమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,స్వామి లు తెలిపారు.

## మండలంలో లాక్ డౌన్ పరిస్థితులను పరిశీలించిన డిసిపి

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం కరోనా నివారణకు రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి అమలు పరుస్తున్న లాక్ డౌన్ ను మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి డిసిపి నారాయణ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కరోనా వ్యాధి రెండవ దశ ఉధృతంగా వ్యాపిస్తున్న తరుణంలో ప్రభుత్వం 10 రోజులు లాక్డౌన్ విధించిందని,జిల్లా వ్యాప్తంగా 18 పోలీస్ స్టేషన్ల పరిధిలో 13 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని,700 మంది పోలీస్ సిబ్బంది నిరంతరం విధులు నిర్వర్తిస్తూ ప్రజలు కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారని,ప్రజలు అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు వెళ్లాలని,వ్యవసాయ పనులకు,ఆసుపత్రులకు,ఉపాధి హామీ పనులకు వెళ్లే వారికి అనుమతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సిఐ శ్రీనివాస్,స్థానిక ఎస్సై రాఘవేందర్ గౌడ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | - | పరిగి | - | 966410714 |
| సి.మోహన్ | - | క్యాతనపల్లి | - | 9849720940 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492417684 |
| బోడ మమత | - | జగిత్యాల | - | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9581872881 |
| జె.రాంబాబు | - | అశ్వరరావుపేట | - | 9505678245 |
| బి.శ్రీకాంత్ | - | భద్రాచలం | - | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | - | సుజాతనగర్ | - | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | - | మధిర రూరల్ | - | 7793953443 |


## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహించిన మైత్రి ఫౌండేషన్



గుమ్మడిదల, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుమ్మడిదల తహశీల్దార్ సుజాత హాజరై స్టాఫ్ నర్సులు జయంతి, ప్రతిభ,సావిత్రి లను శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు తహశీల్దార్ సుజాత మాట్లాడుతూ మే 12న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నర్సుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటారని. ప్రజల ఆరోగ్యరక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ దినోత్సవంనాడు గుర్తు చేసుకుంటారని ఈ కరోనా సమయంలో కూడా నర్సులు నిరంతర సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డి జి ఓ శ్రీధర్ మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్ గుమ్మడిదల గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల రెడ్డి మైత్రి ఫౌండేషన్ ఆంబులెన్స్ పైలెట్ మేకల మహేష్ కుమార్ ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కరోనాని కట్టడి చేయాలంటే ప్రజలందరూ ఇంట్లోనే ఉండి లాక్‌డౌన్‌కి సహకరించాలి :సైబరాబాద్ సీ.పీ సజ్జనార్



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : కరోనా వైరస్ వ్యాప్తి రెండవ వేవ్ అత్యంత ప్రమాదకరంగా తయారైందని, మొదటి వేవ్ కు రెండవ వేవ్ కు చాలా తేడా ఉందని, ప్రజల్లో ఈ వైరస్ త్వరగా వ్యాప్తి చెందుతూ మొత్తం కుటుంబాన్ని కరోనా బారిన పడేలా చేస్తుందని, అందుకే ప్రభుత్వం లాక్ డౌన్ విధించిందని, కరోనాని లాక్ డౌన్ చేయాలంటే, ప్రజలందరూ ఇంట్లోనే ఉండి లాక్‌డౌన్‌కి సహకరించాలని అప్పుడే కరోనా పై విజయం సాధిస్తామని సైబరాబాద్ సీ.పీ సజ్జనార్ తెలిపారు. బుధవారం లాక్ డౌన్ మొదలైనప్పటి నుండి తానే స్వయంగా లాక్ డౌన్ ను పర్యవేక్షిస్తున్నట్లు సీ.పీ సజ్జనార్ తెలిపారు. సైబరాబాద్ పరిధిలో వందకు పైగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు అందులో సీనియర్ పోలీస్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు బందోబస్తులో ఉండి లాక్‌డౌన్‌ని నిరంతరం పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా లాక్ డౌన్ పాటిస్తున్నారని మొదటి లాక్ డౌన్ కన్నా, రెండవ లాక్ డౌన్ లో ప్రజల సహకారం బాగుందని, ప్రజలు స్వచ్ఛందంగా లాక్ డౌన్ పాటిస్తున్నారని అనవసరంగా ఎవరూ ఆందోళన చెందవద్దని నిత్యవసర వస్తువుల కోసం బయటికి వచ్చినప్పుడు మూడు నాలుగు రోజులకు సరిపడా వస్తువులను ఒకసారి కొనుగోలు చేయాలని సమయం తక్కువగా ఉన్నందున మాటిమాటికి అనవసరంగా బయటికి రాకుండా ఉండాలని ప్రజలకు హితవు చెప్పారు. లాక్ డౌన్ ని కచ్చితంగా కఠినంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఒకే చోట ఉండడం జరిగితే వారి పై కేసులు నమోదు చేయనున్నట్లు సజ్జనార్ తెలిపారు. ప్రజలెవరూ కరోనా సమయంలో బయటకు వచ్చి అనవసరంగా కేసులో ఇరుకోవద్దని వారి పై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. లాక్ డౌన్ అమలు పర్యవేక్షణలో సీ.పి.సజ్జనార్ తో పాటు,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, మే12 (ప్రజాపాలన ప్రతినిధి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ విహారిక కాలనీలో మున్సిపల్ జెనరల్ ఫండ్ అంచనా విలువ రూ 20.00లక్షల వ్యయంతో స్థానిక కార్పొరేటర్ బండారు మంజుల రవీందర్ తో కలిసి నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కే. సుభాష్ నాయక్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు సుమిత్, కాలనీ వాసులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్వర్తి సర్పంచ్,కార్యదర్శి,ఉప సర్పంచ్ సస్పెండ్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వెల్వర్తి గ్రామ సర్పంచ్ పసల అన్నా మేరీ,కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్,ఉపసర్పంచ్ తక్కెళ్ల శ్రావణి లపై ఆ గ్రామానికి చెందిన కొంత మంది వార్డు సభ్యులు గతంలో జిల్లా కలెక్టర్,జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేయడంతో వారు విచారణ చేపట్టారు. నిధుల దుర్వినియోగం,పరిపాలనలో అధికార దుర్వినియోగం చేసినట్లు తేలడంతో వారు సర్పంచ్,కార్యదర్శి,ఉపసర్పంచ్ లను 6 మాసాలు సస్పెండ్ చేసినట్లు స్థానిక ఎంపిడిఓ గీతా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బిసి నోట్‌బుక్

# రాజ్యాంగం - సామాజిక వర్గాలు



2.1. భారత రాజ్యాంగంలో 395 ఆర్టికల్స్ ఉన్నాయి. ఇవి 22 పార్టుల కింద విభజించబడ్డాయి. భారత రాజ్యాంగంలో 103 సార్లు రాజ్యాంగ సవరణలు చేర్చబడ్డాయి. ఈ మార్పులన్నీ పార్లమెంటు ఆమోదంతో ప్రజల అవసరాల దృష్ట్యా ఆయా సందర్భాల్ని అనుసరించి చేర్చబడ్డాయి.

2.2. అయితే రిజర్వేషన్లను 50 శాతం మించకూడదు అనే సుప్రీంకోర్టు తీర్పును సవరిస్తూ జనాభా నిష్పత్తిననుసరించి పెంచుకోవచ్చు అనే రాజ్యాంగ సవరణ మాత్రం చేయబడలేదు. ఆ సవరణ చేసినప్పుడు జనాభా లెక్కలననుసరించి ఎప్పటికప్పుడు ఆయా సామాజిక వర్గాలకు రిజర్వేషన్లను పెంచడం సులభతరం అవుతుంది.

2.3 పరిపాలనా యంత్రాంగంలో, న్యాయ వ్యవస్థలో ప్రతి ప్రాంతానికి ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ప్రాతినిధ్యం కల్పిస్తే అన్ని ప్రాంతాలవారికి సమాన అవకాశాలు లభిస్తాయి. అలాగే న్యాయ వ్యవస్థలో కూడా ప్రాదేశిక నియోజక వర్గాల వారీగా ఎంపిక చేయడం ద్వారా అన్ని ప్రాంతాలవారికి సమాన ప్రాతినిధ్యం లభిస్తుంది. ప్రస్తుతం కొన్ని నగరాల్లో ప్రత్యేక శిక్షణల ద్వారా కొన్ని ప్రాంతాలవారు, కొన్ని సామాజిక వర్గాలవారు సింహభాగం అందు కోవడం వల్ల సమతుల్యత దెబ్బతింటున్నది. అసమానతలు పెరుగుతున్నాయి.

2.4. శాశ్వతంగా ఉండే పరిపాలన, న్యాయ వ్యవస్థ అనే ఈ రెండు వ్యవస్థల్లో రాజకీయాల్లో వలెనే ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యం తప్పనిసరి అమల్లోకి వచ్చినప్పుడే అన్ని రంగాల్లో నియోజకవర్గాల వారీగా సమాన అవకాశాలు లభిస్తాయి.

2.5. జాతీయ స్థాయిలో, కేంద్ర స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్‌లు, ఇతర పరిశ్రమలు, ఇతర విభాగాలు, ప్రభుత్వంచేత ఏర్పాటు చేసే స్వయంప్రతిపత్తి సంస్థలు మొదలైన అన్నింటికి ఈ విధంగా ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యంతో, రిజర్వేషన్ల ప్రకారం రోస్టర్‌ను కూడా పాటిస్తూ, అమలు జరపడం ద్వారా ఏటా క్రమక్రమంగా అన్ని ప్రాంతాల వారు ఎదుగుతూ భాగస్వాములవుతూ 25 ఏళ్ళలో దేశంలోని అన్ని ప్రాంతాల, అన్ని నియోజకవర్గాల, రిజర్వేషన్ల ప్రకారం అన్ని సామాజిక వర్గాలకు సమాన ప్రాతినిధ్యం లభిస్తుంది.

2.6. అలా భారత రాజ్యాంగం ఆశించిన సమానత్వం అన్ని ప్రాంతాలకు సమానంగా విస్తరిస్తుంది. అలా అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు విస్తరిస్తాయి. తద్వారా ప్రతి ప్రాంతం ఇది మన రాజ్యాంగం, మన ప్రాతినిధ్యంతో నడుస్తున్నది. మనందరికి సమాన భాగస్వామ్యం ఉన్నది అనే భావన బలపడుతుంది. తద్వారా జాతీయ సమైక్యత ఏర్పడుతుంది.

2.7. ప్రస్తుతం ఉన్న పద్ధతిలో జాతీయ స్థాయిలో, రాష్ట్రాల స్థాయిలో అసమానతలు ఏర్పడుతున్నాయి. ఒక జిల్లా అంత లేని దేశాలు కూడా ప్రపంచంలో కొనసాగు తున్నాయి. అక్కడ వారికి అన్ని అవకాశాలు ఆ దేశ పౌరులకే లభిస్తున్నాయి. సరిగ్గా దీన్ని దృష్టిలో ఉంచుకోవాలి. అంతేకాదు. స్వాతంత్ర్యానికి పూర్వం రెండువేల యేళ్ళుగా అనేక రాజ్యాలుగా, సామంత రాజ్యాలుగా విడిగా కొనసాగడం, పరస్పర యుద్ధాలు, ఇతర ప్రాంతాల నుండి దాడులు, దండ యాత్రలు, రాజ్యాల స్థాపన మొదలైనవి సాగుతూ వచ్చాయి.

2.8. 565 సంస్థానాలు, అనేక ప్రావిన్సులు విడివిడిగా స్వాతంత్ర్యం పూర్వందాకా కొనసాగిన విషయం మనకు తెలుసు. వీటన్నిటిని కొన్ని రాష్ట్రాల్లోకి సరిహద్దులు మార్చారు. అసమ అభివృద్ధి, వెనుకబాటుతనం, అభివృద్ధి చెందిన ప్రాంతాలు ఒకే రాష్ట్రంగా ఏర్పడ్డం వల్ల ఒకే రాష్ట్రంలో వలసాధిపత్యం, వలసలుగా వెనుక బడిన ప్రాంతాలు కొనసాగుతూ రావడం, దాంతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు ముందుకు రావడం మనకు తెలిసిందే.

2.9. సైన్సు, టెక్నాలజీ, సైన్యం, పరిశ్రమలతో సహా సమస్థ రంగాల్లో ప్రాదేశిక నియోజకవర్గాలవారీగా నియామకాలు చేపట్టినప్పుడు అందరికి అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం లభిస్తుంది. రిజర్వేషన్లను అనుసరించి డెబ్బైనుండి తొంభై శాతంగా గల ఆయా సామాజిక వర్గాలవారికి ప్రాతినిధ్యం, అవకాశం లభిస్తుంది.

2.10. ఇలా సమాన అవకాశాలు, సమాన ప్రాతినిధ్యం అనేది ప్రాదేశిక నియోజక వర్గాల వారీగా అన్ని రంగాల్లో ఆచరించడం అవసరం. అప్పుడే అది నిజమైన సమాన అవకాశాలు అవుతాయి. భారత రాజ్యాంగ నిర్మాతలు ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఇది మిగతా రెండు రంగాలైన పరిపాలనా యంత్రాంగం, న్యాయవ్యవస్థ రంగాల్లో అమలు జరపడానికి రాజ్యాంగంలో కొన్ని అదనపు చేర్పులు చేయాల్సి ఉంది.

2.11. వీటిని రాజ్యాంగ సవరణలు అని అనకుండా, రాజ్యాంగంలోని 1, 2, 3, 4 ఆర్టికల్స్‌లో వలె జీవించే హక్కు అయిన 21, 46వ ఆర్టికల్స్‌ను ఉపాధి, ఉద్యోగ గ్యారెంటీ ఇచ్చేవిధంగా సవరించడంతోపాటు వాటిని 31బి, 9వ షెడ్యూల్, 370, 371 కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల, ప్రాంతాల ప్రత్యేక చట్టాలవలె, న్యాయ వ్యవస్థ పరిశీలనా పరిధినుండి మినహాయించేవిధంగా, రాజ్యాంగంలో పొందుపరచడం అవసరం. అలాగే ఆర్టికల్ 39, 39ఎతోపాటు రాజ్యాంగంలోని పార్ట్ 14లోని 308 నుండి 323బి దాకా గల ఆర్టికల్స్‌లో చేర్పులు చేయడం అవసరం.

2.12. దేశంలోని అంతర్గత సంఘర్షణలు, ప్రాంతీయ విభేదాలు, కుల, మత విద్వేషాలు, వలస దోపిడీ జరుగు తున్నదనే అనుమానాలు, భావాలు అన్నీ తొలగిపోవడానికి. పార్లమెంటు ప్రాదేశిక నియోజక వర్గాలకు అన్వయించి అమలు పరచడం అవసరం. తద్వారా అసమానతలు తొలగి, అందరికీ సమాన అవకాశాలు, అన్ని రంగాల్లో, ఉద్యోగాల్లో నియోజకవర్గాల వారీగా ప్రాతినిధ్యం లభించి సమైక్యత వెల్లివిరుస్తుంది.

2.13. ఆయా సామాజిక వర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెంచితే సీట్లు చాలవు అనుకున్నప్పుడు 1950 నాటి జనాభా ప్రకారంగా ఏర్పరచిన చట్టసభల, ప్రజా ప్రతినిధుల సంఖ్యను నేటి జనాభా దామాషాతో హెచ్చించి చట్టసభల సీట్లను పెంచడానికి కూడా రాజ్యాంగ సవరణ చేసుకోవచ్చు. ఇలా మనసుంటే మార్గం ఉంటుంది.

2.14 అందరూ బాగుండాలి. అందులో మనముండాలి. అనే దృష్టితో చూసినప్పుడు ప్రతి కుటుంబం ప్రాతిపదికగా, ప్రతి కులం, ప్రతి వర్గం, ప్రతి ప్రాంతం, ప్రతి నియోజకవర్గం వారీగా, ప్రతి రాష్ట్రం, ప్రతి భాష వారీగా సంస్కృతి అభివృద్ధి జరగాలి. ఇది ప్రాదేశిక నియోజకవర్గాల మౌలిక ప్రాతిపదికపై ఆచరణలోకి రావాలి.

2.15. చట్టసభల్లో మహిళలకు, ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు జరిపే రాజ్యాంగ సవరణ గురించిన బిల్లు చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. ఇది కూడా ఆమోదం పొంది రాజ్యాంగ సవరణ జరిగినప్పుడు ఆయా సామాజిక వర్గాలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం పెరుగుతుంది. తద్వారా వారికి సంబంధించిన సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సాధికారికత గురించిన సామాజిక న్యాయం అమలులోకి వస్తుంది...

**భారత రాజ్యాంగం**
**సామాజిక న్యాయం**

3.1. పౌరహక్కులు, ప్రజాస్వామిక హక్కులు, సహజ న్యాయం, ప్రకృతి పరమైన హక్కులు, సామాజిక హక్కులు, కుటుంబ సంబంధాలు, సామాజిక సంబంధాలు, మానవ సంబంధాలు, సంస్కృతి, మానవీయ విలువలు మొదలైనవి మనిషి ప్రాథమికంగా ఉదాత్తంగా విస్తరిస్తూ వస్తున్న క్రమమే ఆయా సామాజిక పరిణామ క్రమాలను, నిర్వచిస్తుంటాయి. ప్రజాస్వామిక సంబంధాలు, మానవీయ సంబంధాలు, నియంతృత్వం, రాజరికం, గణతెగల సమాజం, భూస్వామ్య సమాజం, ఏకపార్టీ వ్యవస్థ, యుద్ధాలు, శాంతియుత పరివర్తన, సైనిక పాలన మొదలైన నిర్వచనాలు ఇవ్వబడుతుంటాయి. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రేమ, కరుణ, ప్రజ్ఞ, పరస్పర సహకారం, పరోపకారం, మానవీయ సంబంధాలు మౌలికాంశాలు.

3.2. పార్లమెంటులో 1989లో ఓబీసీ రిజర్వేషన్లను మండల్ కమిషన్ సిఫారసులను అనుసరించి నాటి ప్రధానమంత్రి వి.పి.సింగ్ ప్రవేశపెట్టారు. మండల్ కమిషన్ పై ఇంద్ర సహాని కేసు తీర్పుతో 1993లో ప్రధాని పి.వి. నరసింహారావు 27 శాతం ఓబిసి రిజర్వేషన్లు అమల్లోకి తెచ్చారు. 24 ఏళ్ళ అమలు తర్వాత కూడా 7-11 శాతం మాత్రమే అమలు అయ్యాయని ప్రకటించింది. అనగా ఓబిసి విద్యావంతులు, నిపుణులకు చెందిన అవకాశాలను 20 శాతం మేరకు ఇతర సామాజిక వర్గాలకు అందడం లేదు. అనగా కేంద్రం, రాష్ట్రాలు, సమాజం, విద్యాసంస్థలు, శిక్షణా సంస్థలు ఓబిసి సామాజిక వర్గాలను, నిపుణులుగా, అర్హులుగా తీర్చిదిద్దడంలో సమాన అవకాశాలు కనీసం రిజర్వేషన్ల మేరకైనా అందుకునే స్థాయిలో పథకాలు, ప్రయత్నాలు చిత్తశుద్ధితో సాగించలేదని స్పష్టమవుతున్నది. జనాభా దామాషా మేరకు సమాన అవకాశాలు ఓబిసిలు అందుకున్నారనడానికి వారు అన్నిరంగాల్లో 50 శాతానికి పైగా ఎదిగినప్పుడే నిర్ధారణ అవుతుంది.

3.3. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు జనాభా దామాషాను అనుసరించి చట్టసభల్లో అమలులో ఉన్నాయి. బీసీలు 48-56 శాతం ఉన్నారు. కానీ చట్టసభల్లో, ఇతర రంగాల్లో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల వెనుకబడిపోయారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో 1993 నుండి 27 శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టినప్పటికీ, 7-11 శాతం మాత్రమే పొందగలిగారు. కనుక ఇతర సామాజిక వర్గాలు తమ జనాభా దామాషా కన్నా అదనంగా పొందుతున్న ప్రజాప్రాతినిధ్యం బీసీలకు చెందవలసిందే. వీటి గురించి, ప్రజాప్రాతినిధ్యం గురించి బీసీలు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు.

3.4. ప్రస్తుతం గ్రేట్ బ్రిటన్లో 650 నియోజకవర్గాలు, పార్లమెంట్ సభ్యులు ఎన్నికవుతున్నరు. సుమారుగా 96వేల మందికి ఒక ఎం.పి. లేక 68 వేల మంది ఓటర్లకు ఒక ఎం.పి. కొనసాగుతున్నారు. బ్రిటన్ జనాభా 2017లో 16 కోట్ల 62 లక్షలు. ఇంగ్లాండ్ ను, ఇంగ్లాండ్ పరిపాలనను, సంప్రదాయా లను అనుసరిస్తూ మనం రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం జరిగింది.

3.5. ఆ జనాభా దామాషా ప్రకారం చూసినప్పుడు ఒక లక్ష మందికి ఒక పార్లమెంట్ సభ్యుడు చొప్పున మన దేశంలో ఎన్నిక చేసుకోవాల్సి ఉంటుంది. ఆ ప్రకారం సుమారు 13 వేలమంది పార్లమెంటు సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అలా తక్కువ జనాభాతో 70వేల మంది ఓటర్లతో పార్లమెంట్ సభ్యులుగా ఎన్నిక కావడం, పోటీ చేయడం అన్ని సామాజిక వర్గాలకు సులువు. కాగా ప్రస్తుతం 135 కోట్ల జనాభాకు గాను 70-75 కోట్ల ఓటర్లకుగాను 544 మంది పార్లమెంట్ సభ్యులను మాత్రమే ఎన్నుకోవాల్సి వస్తున్నది. తద్వారా సామాన్య ప్రజలు ఎన్నికల్లో పోటీ చేయలేకపోతున్నారు. ప్రాదేశిక నియోజక వర్గం, జనాభా చాలా విస్తారంగా ఒక దేశ జనాభా స్థాయిలో ఉండడం వల్ల కొన్ని సామాజిక వర్గాలే పోటీ చేయడానికి ముందుకు వస్తున్నాయి. 13 వేలమంది పార్లమెంటు సభ్యులతో పార్లమెంటు నడపడం కొంత కష్టం. కానీ సభ్యుల సంఖ్య పెంచడం అవసరం.

3.6. 1947-50ల నాటి జనాభా దామాషా ప్రకారం ఏర్పరిచిన పార్లమెంట్ నియోజకవర్గాలు నేటి జనాభాను అనుసరించి 2,200-2,500 దాకా పార్లమెంట్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. తద్వారా ఇప్పుడున్న పార్లమెంట్ సభ్యుల అవకాశాలు ఏమీ తగ్గకుండా బీసీలకు 50 శాతం, మహిళలకు 50 శాతం చట్టసభల్లో, పార్లమెంట్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టవచ్చు. కనుక చట్టసభల్లో సీట్ల సంఖ్య నాలుగు రెట్లు పెంచడం ద్వారా అన్ని సామాజిక వర్గాలకు ప్రజాప్రాతినిధ్యం అందే అవకాశం ఉంటుంది. ఆ రీత్యా 1100 మంది మహిళలు, 1100 మంది బీసీలు, 350 మంది ఎస్సీలు, 150 మంది ఎస్టీలు పార్లమెంటుకు ఎంపికవుతారు. అందువల్ల అందరికి సమాన అవకాశాలు లభిస్తాయి.

**(తరువాయిభాగం రేవటి సంచికలో..)**



## మరణించిన కార్మికులకు ఘన నివాళులు

మంచిర్యాల టౌన్,మే12,ప్రజాపాలన:మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం లో గత వారం అనారోగ్యం తో చనిపోయిన పర్మినెంట్ కార్మికురాలు జిలకర స్వరూప ,కోవిడ్ కరోనాతో చనిపోయిన ఒప్పంద కార్మికుడు బచ్చల నర్సయ్య లకు బుధవారం మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య ,మున్సిపల్ కమిషనర్ జి.స్వరూప రాణి, కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు సుదమల హరికృష్ణ లు నివాళులు అర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపరు. చైర్మన్,కమిషనర్ లు ఈ సంద్భంగా మాట్లాడతూ మున్సిపల్ కార్మికులకు పట్టణ ప్రజలకు తగు సూచనలు చేశారు అందరు తప్పకుండ మాస్కు,శానిటేజర్, భౌతిక దూరం పాటించాలని చెప్పరు. అలాగే మంచిర్యాల పట్టణ ప్రజలు దయచేసి ఈ కరోనా మహమ్మారి వల్ల చాలా మంది జనాలు చనిపోతున్నారని , అందరూ నిత్య అవసర సరుకులకు తప్ప బయటకు రాకుండా జాగ్రత్త పడాలని కోరారు. పట్టణ ప్రజలు మున్సిపల్ కార్మికులకు తమ ఇండ్లలో ఉండే చెత్తను కాలనీలోకి వస్తున్న చెత్త బండ్లకు స్వయంగా వచ్చి వరికీ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి రాలిన మామిడి కాయలు



మహబూబాద్ జిల్లా, దంతాలపల్లి,వే 12, ప్రజాపాలన ప్రతినిధి: దంతాలపల్లి మండలం లోని రామనుజపురం గ్రామానికి చెందిన దంతాలపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఓలాద్రి ఉమ మల్లారెడ్డి ,మరియు రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి గారి మామిడి తోటలో నిన్నటి గాలి వాన విజృంభనకు మామిడి కాయలు పూర్తిగా రాలి పడ్డాయి.జరిగిన నష్టాన్ని హార్టీ కల్చర్ అఫిసర్ అరుణ్ కుమార్ గారు పరిశీలించారు.అలాగే మల్లారెడ్డి గారు మాట్లాడుతూ మండలంలో ఎందరు నాలాగే నష్టపోయిన వాళ్లు ఉన్నారో వల్ల తోటలకెళ్లి పరిశీలించమని చెప్పారు .వీరి వెంట %ూజూ% దీక్షిత్ కుమార్ ఉన్నారు.

## భద్రాద్రి పట్టణంలో లాక్ డౌన్ ప్రభావం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 12, ప్రజాపాలన ప్రతినిధి:భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని సేవలు నిలిపివేశారు అదేవిధంగా ఉదయం 6 గంటలకు ఆలయం తెరిచి పూజల అనంతరం 10 గంటలకు మూసి వేస్తారని ఆలయ అధికారులు తెలియజేశారు ఆలయ ప్రాంగ ణంలో హైడ్రోక్లోరైడ్ ద్రావణంతో శానిటేషన్ చేసి ఆలయ అర్చకులకు కు ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకుంటు న్నారు.లాక్ డౌన్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటిం చాలని భద్రాచలం సి. ఐ. %ు%. స్వామి చెప్పారు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే అవసరమైతే బయటకు రావాలని పది గంటల తరువాత ఎవరు కూడా బయటకు రావద్దని హెచ్చరించారు. పది గంటల తరువాత రోడ్ల మీదకు వచ్చే వారిపైన నా కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా వ్యాక్సిన్ కోసం వచ్చేవారు తగిన ఆధారాలతో తో రావాలని10 గంటల తర్వాత బయట తిరిగే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు ప్రజలందరూకోవిడ్ నియమ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## నర్సుల సేవలు వెలకట్టలేనివి



బెల్లంపల్లి మే 13 ప్రజా పాలన ప్రతినిధి:కరోన ఆపత్కాలంలో నర్సులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.బుధవారం నాడు బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నర్సుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి నర్సింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కరోనా పేషెంట్లకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని ఆ సేవలకు వెలకట్టలేమని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బత్తుల సుదర్శన్, టిఆర్ఎస్ నాయకులు భీమా గౌడ్, కోమ్మెర లక్ష్మణ్, ఆస్పత్రి ఇన్చార్జి సూపరింటెన్డెంట్ డాక్టర్ రాధాకృష్ణ, పలువురు వైద్యులు, నర్సులు, తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు**

కరీంనగర్ మే 12, ప్రజాపాలన ప్రతినిధి: అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో వైద్య రంగంలో గత కొన్ని ఏళ్ల నుండి పేదవారికి ఆరోగ్యం గురించి నిరంతరం పనిచేస్తున్న బండారి కళ్యాణ్ ని గుర్తించి సర్టిఫికెట్ శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. రానున్న రోజుల్లో పేదవారికి మరింత సేవ చేయాలని కళ్యాణికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి వలస సుభాష్ చంద్రబోస్ నేత, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు పాల్గొన్నారు.

## నేటి నుండి 12 బస్సులు నడిపిస్తాం

**వికారాబాద్ డిపో మేనేజర్ దైవాదీనం**



వికారాబాద్ మే 12 ప్రజాపాలన బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ మేరకు వికారాబాద్ డిపో నుండి మొత్తం 12 బస్సులు నడిపిస్తామని డిపో మేనేజర్ దైవాదీనం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వికారాబాద్ బస్ స్టాండ్ నుండి హైదరాబాద్ కు 4 బస్సులు, సదాశివాపేటకు 2 బస్సులు, తాండూర్ కు 2 బస్సులు, శంకరపల్లికి 2 బస్సులు, పరిగికి ఒక బస్సు, చేవెళ్ల - శంకరపల్లి మార్గంలో ఒక్క బస్సు చొప్పున మొత్తం 12 బస్సులు నడిపిస్తామని పేర్కొన్నారు. ఉదయం 6.00 గంటల నుండి 10.00. వరకు మాత్రమే ఈ బస్సులు నడుపనున్నట్లు తెలిపారు.




# తగ్గేదే లే..! వార్ లో గెలిచి కిడ్స్ తో బన్ని సెలబ్రేషన్!!




చైనా నాటిన విత్తనం కరోనా .. పలు అంతర్జాతీయ జర్నల్స్ దీనికి ప్రూఫ్ లు చూపిస్తున్నాయి. ఇది ప్రపంచ దేశాల్ని ఒణికిస్తోంది. ముఖ్యంగా దాయాది దేశం నుంచి వచ్చిన కరోనా భారతదేశంలో అమాయక ప్రజల జీవితాల్ని అల్లకల్లోలం చేస్తోంది. ఈ వైరస్ తెలుగు రాష్ట్రాల్లోనూ అన్నిచోట్లా విస్తరించింది. ముఖ్యంగా హైదరాబాద్ లో వీధివీధినా ప్రవేశించింది. అక్కడ సామాన్య ప్రజలతో పాటు సెలబ్రిటీల్ని వెంటాడుతోంది. వేలాది కార్మికులు ఆధారపడి జీవిస్తున్న వినోదరంగాన్ని పెద్ద దెబ్బ కొట్టింది. వైరస్ ని తరిమికొట్టాలన్న కసి ప్రజల్లో అంతకంతకు పెరుగుతోంది. ఎవరికి వారు వారియర్స్ లా ధైర్యంగా ఎదుర్కొంటున్నారు. సినీరంగం వరకూ చూస్తే.. ఒక్క మెగా కాంపౌండ్ లోనే ఆరుగురికి సోకింది ఈ వైరస్. మెగాస్టార్ చిరంజీవి- రామ్ చరణ్ -నాగబాబు- కళ్యాణ్ దేవ్- పవన్ కల్యాణ్ ఇప్పటికే ఈ వైరస్ ను ఎదుర్కొని వార్ లో గెలిచారు. ఇప్పుడు స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కూడా వైరస్ నుంచి సురక్షితంగా బయటపడ్డారు. 15 రోజుల క్వారంటైన్ తర్వాత బన్ని పూర్తిగా కోవిడ్ నుంచి కోలుకున్నారు. అతడు నిర్బంధంలో ఉన్నప్పుడు దోసెలు స్వయంగా వండి తినిపించిన అర్హ ప్రేమను ఎవరూ మర్చిపోలేదు. ఇదిగో ఇలా డాడీ పూర్తిగా కోలుకుని తన గదిలోంచి బయటకు రాగానే తనను హగ్ చేసుకుని కుమారుడు అయాన్.. కుమార్తె అర్హ ఎంతో సెలబ్రేట్ చేసుకున్నారు. వార్ లో గెలిచిన వారియర్ లా బన్ని ఆనందం చూస్తున్నారు కదా.. నిజానికి ఇది ఎందరికో స్ఫూర్తి నిచ్చే వీడియో. దాయాది దేశంపై గెలిచినంత ఆనందం ఆ ముగ్గురిలో కనిపిస్తోంది మరి! నిజానికి కరోనా వల్ల 5-8 శాతం మంది మాత్రమే తీవ్ర ఇబ్బంది పడేది. 92 శాతం మందికి ఎలాంటి సమస్యా లేదు.. కొద్ది పాటి నీరసం ఎదుర్కొని తర్వాత కోలుకుంటున్నారు. బన్నీ మైల్డ్ లక్షణాల నుంచి వెంటనే కోలుకోగలిగారు. ఇక మళ్లీ పుష్ప షూటింగ్ గురించి ఆలోచిస్తారు. సుక్కూ ఇప్పటికే తగ్గేదే లే..! అని బన్నీకి క్లియర్ కట్ గా చెప్పారట. అదీ సంగతి..!


# సూపర్ స్టార్ పూర్తి చేశాడు..!



సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం "అన్నాత్తే". డైరెక్టర్ సిరుతై శివ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కోవిడ్ పరిస్థితుల్లో కూడా గత నెల రోజులుగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో చిత్రీకరణ జరుపుతున్నారు. అయితే సోమవారంతో రజనీకాంత్ కు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణ పూర్తయిందని తెలుస్తోంది. నెల రోజులుగా నిర్విరామంగా షూటింగ్ చేసిన రజినీ.. తన పోర్షన్ షూట్ కంప్లీట్ అవడంతో చెన్నై కు బయలు దేరి వెళ్లారు. నిజానికి మహమ్మారి వైరస్ కి భయపడి యువ హీరోలే షూటింగ్ నిలిపివేస్తే.. వయసు మీద పడిన రజనీ చిత్రీకరణలో పాల్గొనడం ఏంటని అందరూ ఆశ్చర్యపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో రజినీ రిస్క్ చేయడం అవసరమా అని కామెంట్స్ చేసిన వారు కూడా ఉన్నారు. అయినా సరే కోవిడ్ జాగ్రత్తలు తీసుకుంటూ సీనియర్ సూపర్ స్టార్ చిత్రీకరణ పూర్తి చేశారు. ఈ షెడ్యూల్ లో రజినీ తో పాటుగా ప్రధాన తారాగణం పాల్గొనే కీలక సన్నివేశాలు తీసినట్లు తెలుస్తోంది. హీరోయిన్ నయనతార ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి చేశారు. రజినీకాంత్ ఓ వారం విశ్రాంతి తీసుకుని 'అన్నాతే' సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు మొదలు పెట్టనున్నారని సమాచారం. ఇది అయిన కెరీర్ లో వస్తున్న 168వ సినిమా. ఈ చిత్రంలో కీర్తి సురేష్ - మీనా - ఖుష్బు - ప్రకాష్ రాజ్ - జగపతిబాబు తదితరులు ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. డి ఇమ్మాన్ సంగీతం సమకూరుస్తున్నారు. దీపావళి కానుకగా 'అణ్ణాత్తే' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# రాధే బ్యూటీకి నోరా డ్యాన్స్ పాఠాలు నేర్పారా?

వరుసగా స్పెషల్ నంబర్లతో పాపులరైన నోరా ఫతేహి.. శిష్యుల జాబితాలో లోఫర్ బ్యూటీ దిశా చేరింది. డ్యాన్స్ ల విషయంలో దిశ పటానీకి నోరా ఫతేహి మాత్రం ఓ టీచర్ లా కినిపిస్తుందిట. దిశా పటానీకి డాన్సుల్లో మెళకువలు తెలిసినా నోరా తనకన్నా గొప్ప డ్యాన్సర్ అని నోరా దగ్గర నుంచి ఎన్నో తెలియని విషయాలు..డాన్స్ మూవ్ మెంట్స్...సిగ్నేచర్ స్టెప్పులు నేర్చుకున్నట్లు దిశా తెలిపింది. ఇద్దరం స్నేహితులం కావొచ్చు..ఒకరి గురించి ఒకరు చెప్పుకోవచ్చు. కానీ నాకు మాత్రం డాన్సు గురూ అంటూ నోరాకి ప్రత్యేకమైన స్థానాన్ని కట్టబెట్టింది దిశా పటానీ. హాట్ హాట్ ఫోజుల్లో సైతం నోరాని అప్పుడప్పుడు అనుకరిస్తానని తెలిపింది. మొత్తానికి సమకాలీకులైనా..స్నేహితురాలే అయినా నోరాకి దిశా ఇచ్చిన స్థానం మాత్రం గొప్పదే. అయితే ఇద్దరి మధ్య వయసు వ్యత్యాసం మాత్రం నాలుగేళ్లు ఉంది. లోఫర్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైన దిశా పటాని తర్వాత పూర్తిగా బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. లోఫర్ ఫెయిలయ్యాక తెలుగులో సరైన అవకాశాలు రాలేదు. దీంతో అమ్మడు ముంబైలోనే మకాం వేసింది. ఇక నోరా ఫతేహి టెంపర్ లో ఐటమ్ భామగా కనిపించిన సంగతి తెలిసిందే. బాహుబలి మనోహరి పాటతో అద్భుత ఫాలోయింగ్ పెంచుకుంది. కిక్-2- షేర్ తదితర చిత్రాల్లో సైతం ఐటం పాటల్లో నటించింది. బాలీవుడ్ లో ఓ సాకీ సాకీ పాటతో మరింత పాపులారిటీ పెంచుకుంది. దిశా నటించిన రాధే మే 14న రిలీజవుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నోరాతో త్రోబ్యాక్ ఫోటోలను దిశా షేర్ చేసింది.



## మెగాస్టార్ తో ఎలాంటి సంచనాలు క్రియేట్ చేస్తాడో..!



మెగాస్టార్ చిరంజీవితో - సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో ఓ మూవీ సెట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇదే కనుక నిజమైతే చిరు తో సందీప్ ఎలాంటి సినిమా తీస్తాడనే దాని గురించి అభిమానులు చర్చించుకుంటున్నారు. 'అర్జున్ రెడ్డి' 'కబీర్ సింగ్' సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న సందీప్ వంగా.. ప్రస్తుతం హిందీలో రణ్ బీర్ కపూర్ హీరోగా 'యానిమల్' అనే సినిమా తెరకెక్కిస్తున్నాడు. దీని తర్వాత మెగాస్టార్ తో నే సందీప్ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే చిరు బాడీ లాంగ్వేజ్ కు తగ్గట్టుగా ఓ కథ రెడీ చేసుకున్న సందీప్.. త్వరలోనే ఆయనకు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాడని అంటున్నారు. చిరంజీవి సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత తన ఇమేజ్ ని వయసుని దృష్టిలో పెట్టుకొని కమర్షియల్ కథలను.. దానికి తగ్గట్టు పాత్రలను ఎంచుకుంటున్నారు. అయితే యంగ్ డైరెక్టర్ సందీప్ చేసిన రెండు సినిమాలు రా అండ్ రస్టిక్ గా రూపొందాయి. ప్రస్తుతం చేస్తున్న 'యానిమల్' సినిమా కూడా గ్యాంగ్ స్టర్ కథాంశంతో రూపొందే ఓ క్రైమ్ డ్రామా అని తెలుస్తోంది. ఒకవేళ చిరు - సందీప్ వంగా కాంబినేషన్ నిజమే అనుకుంటే సినీ అభిమానులు కచ్చితంగా మరో వైవిధ్యమైన చిత్రాన్ని ఎక్సపెక్ట్ చేస్తారు. దీనికి తగ్గట్టే మెగా ఫ్యాన్స్ కూడా సందీప్ కి మెగాస్టార్ తో వర్క్ చేసే ఛాన్స్ వస్తే మాత్రం సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి రాబోయే రోజుల్లో వీరి కలయికలో విభిన్నమైన సినిమాని చూసే అవకాశం దక్కుతుందేమో. ఇకపోతే మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో 'ఆచార్య' సినిమా చేస్తున్నాడు. ఇందులో తనయుడు రామ్ చరణ్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడు. దీని తర్వాత మోహన్ రాజా దర్శకత్వంలో 'లూసిఫర్' తెలుగు రీమేక్ లో నటించనున్నాడు. ఇదే క్రమంలో మెహర్ రమేష్ తో 'వేదళమ్' రీమేక్ చేయనున్నారు. అలానే బాబీ దర్శకత్వంలో ఓ సినిమాకు చిరంజీవి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

# నితిన్ చెక్ ఓటీటీలో క్లిక్కవుతుందా?




యూత్ స్టార్ నితిన్ నటించిన రెండు సినిమాలు ఓటీటీలో స్ట్రీమింగుకి సిద్ధమవుతున్నాయి. రంగ్ దే.. చెక్ సినిమాల రిలీజ్ తేదీలు లాక్ అయ్యాయి. ఇక నితిన్ కథానాయకుడిగా చంద్ర శేఖర్ ఏలేటి తెరకెక్కించిన చెక్ ఫిబ్రవరి 26న విడుదలైంది. మరణశిక్షను ఎదుర్కొంటున్న ఖైదీ ఆదిత్య పాత్రలో నితిన్ నటించారు. చెక్ నిజ సంఘటనల ఆధారంగా రాసుకున్న స్క్రిప్ట్. జైలు శిక్ష సమయంలో చెస్ ఆడిన ఒక అమెరికన్ ఖైదీ కథ అని దర్శకుడు వెల్లడించారు. జైలు నేపథ్యంలో ప్రయోగాత్మక చిత్రమిది. ప్రయోగాలు చేయడంలో.. టెక్నికల్ గా ఉన్నతంగా సినిమాలు తీయడంలో ఏలేటి చాలా అనుభవజ్ఞుడు కాబట్టి ఈ సినిమా చేస్తున్నానని నితిన్ తెలిపారు. ఈ చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్ లాయర్ పాత్రలో నటించగా.. రెండవ కథానాయికగా ప్రియా ప్రకాష్ వారియర్ నటించింది. కల్యాణ్ మాలిక్ సంగీతం సమకూర్చారు. కానీ ఈ సినిమా ప్రేక్షకుల అంచనాల్ని అందుకోవడంలో దారుణంగా విఫలమైంది. నితిన్ కెరీర్ లోనే డిజాస్టర్ గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమాని ఓటీటీలో రిలీజ్ చేస్తున్నారు. మే 14 నుంచి సన్ నెక్ట్స్ లో స్ట్రీమింగ్ కానుంది. థియేటర్లలో ఆదరించలేదు. కనీసం ఓటీటీల్లో అయినా చెక్ హిట్టవుతుందేమో చూడాలి. అలాగే నితిన్ - కీర్తి సురేష్ జంటగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన రంగ్ దే పెద్ద తెరపై చక్కని వసూళ్లను దక్కించుకుంది. ఈ సినిమా మే 21 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. రంగ్ దే ఓటీటీ ఆదరణ ఎలా ఉండనుందో వేచి చూడాలి. ఇటీవల వైల్డ్ డాగ్.. జాతిరత్నాలు .. ఉప్పెన.. వకీల్ సాబ్ వంటి చిత్రాలు ఓటీటీల్లో విశేష ఆదరణను దక్కించుకున్న సంగతి తెలిసిందే.

# యాప్ లో ఉచిత సినిమాలు చూపిస్తున్న కుర్ర బ్యూటీ



కరోనా లాక్ డౌన్ తమ పొట్ట కొట్టిందని వాపోతున్న నవతరం నటీమణులెందరో. లాక్ డౌన్ లో ఇల్లు కొని అప్పు తీర్చలేక బుక్కయ్యానని శ్రుతిహాసన్ అంత పెద్ద స్టార్ హీరోయినే వాపోయింది. ఇక నేటితరంలో మన్నారా చోప్రా తన కెరీర్ ని పెద్దగా ప్లాన్ చేస్కుంటున్న క్రమంలో కరోనా అన్నిటికీ రెయిన్ చెక్ పెట్టేసిందని పలు ప్రాజెక్టులు పెండింగ్ లో పడిపోయాయని కూడా వాపోయింది. మొదటిసారి లాక్ డౌన్ వల్ల హైదరాబాద్ లో ఓ స్టార్ హొటల్లోనే ఐదారు నెలల పాటు లాక్ అయిపోవాల్సి వచ్చిందని వెల్లడించారు. తన శరీరంలోకి కరోనా ప్రవేశించి దానంతట అదే వెళ్లిపోయిందని అప్పటికి ఇంకా మందులు కూడా రాలేదని చెప్పి షాకిచ్చింది ఈ బ్యూటీ. ప్రస్తుతం సెకండ్ వేవ్ సమయంలో మాత్రం ఎన్నో జాగ్రత్తలు తీసుకుని కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తోంది. వరుసగా సోషల్ మీడియా ఫోటోషూట్లను షేర్ చేస్తూ అభిమానుల్ని పెంచుకుంటున్న మన్నారా.. గత కొంతకాలంగా ప్రముఖ గేమింగ్ యాప్ లు .. లఘు చిత్రాల యాప్ లకు ప్రచారం చేస్తోంది. తాజాగా లూడో గేమ్ సరికొత్త ట్రీట్ తో యాప్ లో అందుబాటులో ఉందని వెల్లడించిన మన్నారా.. తాను నటించిన %--%హాలే దిల్%--% అనే షార్ట్ ఫిలిం ఫలానా యాప్ లో ఉందని ప్రచారం మొదలు పెట్టింది. మరోవైపు ఎవ్వర్ లేటెస్ట్ భంగిమలతో గ్రీన్ టాప్ లో బ్యాక్ లెస్ ఫోజులను షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి.

# క్రికెట్ కోచ్ గా మహేష్ ప్రయోగం?



సూపర్ స్టార్ మహేష్ బాబు- అనీల్ రావిపూడి కాంబినేషన్ మరో సినిమాకి సన్నాహకాల్లో ఉన్న సంగతి తెలిసిందే. సర్కార్ వారి పాట- ఎఫ్ -3 చిత్రీకరణలు పూర్తికాగానే ఈ జోడీ సెట్స్ కు వెళ్లనున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. రఫ్ కాంపిటీషన్ ఉన్నా.. మరోసారి మహేష్ ని లాక్ చేసేందుకు అనీల్ రావిపూడి ఏ ఒక్క అవకాశాన్ని విడిచి పెట్టడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు.. ఈసారి మహేష్ కోసం అనీల్ ఎంచుకున్న పాత్ర పైనా లీక్స్ అందాయి. సరిలేరులో మహేష్ ని ఆర్మీ ఆఫీసర్ గా చూపించిన అనీల్.. తదుపరి సినిమాలో ఆసక్తికర పాత్రలో చూపిస్తారట. ఇందులో మహేష్ క్రికెట్ కోచ్ గా కనిపించనున్నాడని క్రీడా నేపథ్య చిత్రమిదని సోర్సెస్ చెబుతున్నాయి. క్రికెట్ శిక్షకుడి పాత్ర మహేష్ కి నచ్చిందని లీకులందుతున్నాయి. అలాగే అనీల్ మార్క్ ఎంటర్ టైన్ మెంట్ ఇందులో మిస్ కాకుండా జాగ్రత్త పడుతున్నారట. సరిలేరు నీకెవ్వరు లో మహేష్ ఆర్మీ ఆఫీసర్ అనగానే సీరియస్ యాక్షన్ స్టోరీ అనుకున్నారు. కానీ ఆ తర్వాత బయటకొచ్చిన ప్రచార చిత్రాల్ని బట్టి అనీల్ మార్క్ వినోదాత్మక చిత్రమిదని అర్థమైంది. సంక్రాంతి బరిలో సరిలేరు నీకెవ్వరు బ్లాక్ బస్టర్ వసూళ్లను సాధించింది. అందుకే ఈ జోడీ రిపీటవుతోందనగానే అందరిలో ఆసక్తి నెలకొంది. అయితే ఈ సినిమాకి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం కరోనా సెకెండ్ వేవ్ కారణంగా షూటింగ్ లు అన్ని నిలిచిపోయిన సంగతి తెలిసిందే. సర్కార్ వారి పాటకు మహేష్.. ఎఫ్ 3కి రావిపూడి బ్రేక్ ఇచ్చారు.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989